ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ఏలూరు
జిల్లా వార్తలు
5
ఆదివారం 2 జూన్ 2024

ఏలూరు **ఉష్ణోగ్రతలు**
గరిష్ఠం : 37.0
కనిష్ఠం : 27.0

వడదెబ్బతో ఇద్దరి మృతి

కుక్కునూరు, జూన్ 1 : మండలం సీతారామనగరంలో ఇద్దరు వృద్ధులు వడదెబ్బకు గురై మృతి చెందారు. శుక్రవారం గ్రామానికి చెందిన ఏలూరి ముక్తేశ్వరరావు (63) తాను సాగు చేస్తున్న ఆకుకూరల తోట వద్దకు వెళ్ళి వడదెబ్బకు గురికాగా, గ్రామానికి చెందిన వృద్ధురాలు షేక్ మహబూబి (70) ఎండ తీవ్రత తట్టుకోలేక వడదెబ్బ బారిన పడింది. తీవ్ర అస్వస్థతకు గురైన వీరిని భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి పొద్దుపోయిన తర్వాత మృతి చెందారు. శనివారం గ్రామానికి మృతదేహాలను తీసుకొచ్చారు.

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం : కలెక్టర్

ఏలూరుసిటీ, జూన్ 1 : జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేశ్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించే సర్ సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలు భద్ర పరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లకు ఏ విధమైన మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామని అదే రీతిలో కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. స్ట్రాంగ్‌రూమ్ , కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమేరా నిఘా ఉందన్నారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ కలిసి ఓట్ల లెక్కింపునకు 28 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఈవీఎంల ఓట్ల లెక్కింపు సుమారు 20 నిమిషాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నామన్నారు. ఈ విధంగా 16 నుంచి 21 రౌండ్లలో ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఉండవచ్చన్నారు. ఓట్ల లెక్కింపు కోసం సుమారు వెయ్యిమంది సిబ్బందిని నియమించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందని, కౌంటింగ్ కేంద్రం పరిధిలో నోఫ్లై జోన్‌గా నిషేధ ఆజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. ఎంపీడీవోలకు మెజిస్టీరియల్ అధికారాలు ఇచ్చినట్టు తెలిపారు.


సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

ఏలూరు క్రైం, జూన్ 1 : సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, కౌంటింగ్‌లు జరిగే ఇంజనీరింగ్ కాలేజీలో భద్రతతో పాటు ప్రాంగణం వెలుపల, లోపల ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాల పార్కింగ్, బందోబస్తు చర్యలపై అధికారులతో సమీక్షించారు. సీఆర్ఆర్ కాలేజీలోకి వెళ్లేందుకు ఎంట్రీ, ఎగ్జిట్ దారులు మినహాయించి మిగతా మార్గాలు అన్నీ మూసివేయాలని ఆదేశించారు. కాలేజీ ప్రహరీ రెండు వైపులా రాళ్ళు, కట్టెలు లేకుండా చూడాలని, ముళ్ళ కంచెలను ఏర్పాటు చేయాలన్నారు. నాన్ కేడర్ ఎస్పీ సుప్రజ, ఏఎస్పీ జి.స్వరూపరాణి, ఏఆర్ ఏఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వరరావు, బోణం ఆది ప్రసాద్, డీఎస్పీ శ్రీనివాసరావు, త్రీటౌన్ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మద్దిలో ప్రత్యేక పూజలు

బుట్టాయగూడెం(జంగారెడ్డిగూడెం), జూన్ 1 : మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో హనుమత్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకోడానికి ఉదయం నుంచే భక్తులు వేలాదిగా తరలివచ్చి బారులు తీరారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రభాత సేవ, నిత్యార్చన, నిత్య హోమం, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పములు, ప్రసాద వితరణ నిర్వహించారు. లక్ష తమలపాకులతో ప్రత్యేక పూజలను జరిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. పది వేల మంది భక్తులకు అన్నసమారాధన జరిపినట్లు తెలిపారు. జంగా రెడ్డిగూడెం డీఎస్పీ రవీచంద్రారెడ్డి, సీఐ రమేష్, లక్కవరం ఎస్సై ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. జయంతి సహిత కల్యాణ మహోత్సవాలు జూన్ నాలుగో తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.


మద్దిలో స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



సర్వే సంబరాలు

మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ టీడీపీ-జనసేన-బీజేపీ వైపే మొగ్గు

- గోదావరి జిల్లాల్లో తిరుగులేదంటూ నిర్ధారణ
- వైసీపీకి ఎక్కడా అడ్రస్ లేదంటూ ఇంకొన్ని సంస్థలు
- రెండురోజుల్లో కౌంటింగ్... కౌంట్‌డౌన్

దేశవ్యాప్తంగా పోలింగ్ ముగిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా ఓటర్ల నాడిని ప్రతిబింబించే విధంగా ఎగ్జిట్‌పోల్స్ కుప్పలు తెప్పలుగా వెలువడ్డాయి. అత్యధిక సర్వే సంస్థలు తెలుగుదేశం, జనసేన, బీజేపీతో కూడిన కూటమికి అనుకూలంగా ఫలితాలు వెలువరించాయి. అసెంబ్లీ, ఎంపీ స్థానాలు రెండింటిలోనూ కూటమి పైచేయి సాధించబోతున్నట్టు తమ సర్వే ఫలితాలను ఈ సంస్థలు బహిర్గతం చేశాయి. ఇంకోవైపు వైసీపీ స్వల్ప మెజార్టీతో గట్టు ఎక్కడం ఖాయమంటూ మరి కొన్ని సర్వే సంస్థలు ఫలితాలు ప్రకటించాయి.

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

దేశవ్యాప్తంగా జరిగిన పార్లమెంట్, వివిధ రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్ ప్రక్రియ ఆసాంతం శనివారం సాయంత్రంతో ముగిసింది. ఆ ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ బహిర్గతమయ్యాయి. ప్రత్యేకించి శనివారం నాడంతా ఈ పోల్స్‌లో ఎటువంటి ఫలితాలు ఎవరి వైపు మొగ్గు చూపుతాయోనన్న ఉత్కంఠతోనే అంతా ఆసక్తిని కనబరిచారు. ఇందుకు తగ్గట్లుగానే తమ నియోజకవర్గాల్లో పోలింగ్ నుంచి ఇప్పటి వరకు తమకు ఉన్న అంచనాలను తాజా సర్వే ఫలితాలతో బేరీజు వేసుకున్నారు. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో గడిచిన 2019 నాటి ఎన్నికల ఫలితాలు ఈసారి తిరగబడబోతున్నాయంటూ అనేక సర్వే సంస్థలు ప్రకటించాయి. వాస్తవానికి ఎగ్జిట్ పోల్స్‌పై అత్యధికులు విశ్వాసంతో ఉన్న ఇప్పటికి తాము వేసిన అంచనాలకు అనుగుణంగానే ఫలితాలు ఈనెల 4న వెలువడతాయనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పేరొందిన సర్వే సంస్థలు, మరికొన్ని సర్వేలను ఆదినుంచి నిర్దేశిస్తున్నా సంస్థలు ఏకబిగిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కూటమిదే పైచేయి అన్నట్టుగా తెలిపాయి. ఏ పరిస్థితుల్లోనూ వైసీపీకి ఎక్కడ ఎడ్జ్‌కూడా లేదన్నట్టుగా సర్వే ఫలితాలు ఉన్నాయి. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో సహా ఏలూరు పార్లమెంట్‌లోనూ కూటమిదే పైచేయి అన్నట్లుగా మరికొన్ని సర్వే సంస్థలు నిర్దేశించాయి. ఇప్పటివరకు కొన్ని నియోజకవర్గాల్లో కూటమి, వైసీపీ పక్షాల మధ్య పీట్టీపీట్టీ అన్నట్లుగా స్థానికంగా ఫలితాలను అంచనా వేశారు. అయితే వీటన్నింటికి భిన్నంగా ఫలితాలు ఏకపక్షంగా ఉండబోతున్నాయంటూ ఆయా సర్వే సంస్థలు ప్రకటించడం విశేషం. ఎట్టి పరిస్థితుల్లోనూ వైసీపీ అథఃపాతాళానికి చేరడం ఖాయమని తాము చెబుతూనే ఉన్నామని, దానికి అనుగుణంగానే ఎగ్జిట్ ఫలితాలు ప్రతిబింబిస్తున్నాయని కొందరు నిర్ధారణకు రాగలిగారు. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో ప్రతి నియోజకవర్గంలోనూ కూటమి వైసీపీ పక్షాల మధ్య హోరాహోరీగా పోరు సాగింది. పోలింగ్ రోజున ఆఖరి క్షణంలో మహిళా ఓటర్లు బారులు తీరి ఉండటం, అనుకూలత తమదే అంటే తమదేనంటూ ఒకవైపు కూటమి, మరోవైపు వైసీపీ లెక్కలు వేసుకున్నాయి. ఇదే తరహాలో కొన్ని సర్వే సంస్థలు వైసీపీ స్వల్ప మెజార్టీతో గట్టెక్కవచ్చని రాష్ట్రస్థాయిలో ప్రకటించాయి.

జిల్లాల వారీగా సంఖ్యను క్రోడీకరించకుండా రాష్ట్రస్థాయిలోనే లెక్క కట్టారు. ఇంకో విచిత్రమైన విషయం ఏమిటంటే తెలుగుదేశం పోటీ చేసిన స్థానాలతో పాటు కైకలూరులో బీజేపీ, పోలవరం, ఉంగుటూరు నియోజకవర్గాల్లో పోటీ చేసిన జనసేన అభ్యర్థులు గెలుపు ఏకపక్షమేనంటూ దాదాపు అన్ని సర్వే సంస్థలు ఒక నిర్ధారణకు వచ్చాయి. ఇది కాస్త కూటమిలో మరింత విశ్వాసాన్ని పెంపొందించింది.

మరో రెండురోజుల్లో తేలిపోతోంది..

రాబోయే రెండురోజుల్లోనే ఓట్ల లెక్కింపు జరగనుంది. దీనికి అనుగుణంగానే అన్ని పార్టీలు ఇప్పటికే మానసికంగా సిద్ధపడ్డాయి. ఎగ్జిట్ పోల్స్ తమకు అనుకూలంగా ఉంటే తాము ఆశించినట్లుగానే జరిగిందని, ఇరుపార్టీలు అనుకూలురు సంబరాలు చేసుకుంటూ ఉండగా, తెలంగాణలో జరిగిన ఎగ్జిట్ పోల్స్‌ను ప్రస్తావిస్తూ ఈసారి కూడా కొంత మార్పులు, చేర్పులు ఉండవచ్చవంటూ ఇదంతా 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపుతో తేలనుందని, అభ్యర్థులంతా ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. ఓట్ల లెక్కింపులో పాల్గొనే ఏజెంట్లకు పదేపదే శిక్షణలో మునిగి తేలుతున్నారు. ఇంకోవైపు ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉండడంతో కూటమి తరపున పోటీచేసిన అభ్యర్థుల శిబిరాల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది. ఏలూరు లోక్‌సభ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్ గెలుపు ఖాయమని అత్యధికులు విశ్వసిస్తుండగా, దీనికి అనుగుణంగానే ఎగ్జిట్ పోల్స్‌లోనూ సానుకూలత కనిపించిందని టీడీపీ భావిస్తోంది. కొన్ని ప్రత్యేకించి సర్వే సంస్థలు మినహా, మిగతా అత్యధిక సంస్థలన్నీ కూటమి విజయం ఖాయమని తేల్చడంతో కౌంటింగ్ ప్రక్రియ సవ్యంగా సాగేలా వివిధపక్షాల అభ్యర్థులంతా ఇప్పుడు జాగ్రత్త పడుతున్నారు. ఏలూరు, ఉంగుటూరు నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు మధ్యాహ్నంలోపే వెలువడుతుందని భావిస్తున్నారు. ఏ నియోజకవర్గంలో ఎన్నెన్ని రౌండ్ల లెక్కింపు పూర్తి చేయబోతున్నారో అధికారికంగా ప్రకటించారు. ఏలూరు లోక్‌సభ స్థానం పరిధిలో మొత్తంమీద 21 రౌండ్లలో ఓట్లు లెక్కిస్తారు. ఉంగుటూరు, ఏలూరు నియోజకవర్గాల్లో 16 రౌండ్ల చొప్పున పోలవరం, నూజివీడులో 21 రౌండ్ల చొప్పున ఒక్క కైకలూరులో 17 రౌండ్లు, చింతలపూడిలో 20 రౌండ్ల, దెందులూరులో 18 రౌండ్లతో ఫలితాలను ప్రకటిస్తారు. సాధ్యమైనంత మేర మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల్లోపే ఫలితాలు ఆసాంతం వెలువడేలా ఇప్పటికే జాగ్రత్తలు తీసుకున్నారు. తదానుగుణంగానే అటు అధికార యంత్రాంగం, ఇటు రాజకీయపక్షాల ఏజెంట్లు కౌంటింగ్‌కు సిద్ధమవుతున్నారు.

అంతా ఆర్భాటమే..!

అన్ని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, హెల్త్‌వెల్‌నెస్ సెంటర్లు, గ్రామ సచివాలయాలు నిర్మించి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని సీఎం జగన్ చెప్పిన మాటలు నీటి మూటలుగా మారాయి. ప్రభుత్వ భవనాలు నిధులు లేక మధ్యలోనే ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కొన్ని నిర్మాణాలు పూర్తయినా ఉపయోగంలోకి రాకపోవడం, కొన్ని నిర్మాణాలు సగం నిర్మాణదశలోనే నిలిచిపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. కాంట్రాక్టర్లకు వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదు. అసంపూర్తి భవనాలతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథాగా మారే పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ భవనాల నిర్మాణం ఒట్టిమాటే..

- నిధుల లేమితో ముందుకు సాగని పనులు
- బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ల నిరాసక్తత
- ఏళ్లు గడిచినా వినియోగంలోకి రాని నూతన భవనాలు
- వృథాగా మారిన కోట్లాది ప్రజాధనం

ఆంధ్రజ్యోతి పరిశీలన


చింతలవల్లిలో పునాది దాటని వెల్‌నెస్ సెంటర్

■ పునాది దశ దాటలేదు..

ముసునూరు : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రతి గ్రామంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, జగనన్న పాలవెల్లువ కేంద్రం, డిజిటల్ లైబ్రరీ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ముసు నూరు మండలంలోని 16 పంచాయతీల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు నాలుగేళ్ల క్రితం రూ.17.54 కోట్లు మంజూరు చేశారు. ఈ భవన నిర్మాణాలను అధికారపార్టీ నాయకులకు అప్పగించారు. ఈ భవనాలు రెండేళ్లలో పూర్తికావాల్సి ఉండగా, గ్రామాల్లో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. 16 డిజిటల్ లైబ్రరీ భవనాలు నిర్మించాల్సి ఉండగా, ఒక లోపూడిలో మాత్రమే ఒక భవనం వినియోగంలోకి రాగా, మిగిలిన 15 గ్రామాల్లో నేటికీ భూమిని కేటాయించలేదు. 13 హెల్త్‌క్లినిక్ భవనాలకు గాను రెండు పూర్తికాగా మిగిలిన 11 భవనాలు పునాది దశలోనే ఉన్నాయి. 8 అమూల్ పాలకేంద్రాలకు ఒకటి మాత్రమే వినియోగంలోకి రాగా, మిగిలిన ఏడు భవనాలకు నేటికీ శంకుస్థాపన జరగలేదు. 16 రైతుభరోసా కేంద్రాలకు ఐదు భవనాలు వివిధ దశల్లో ఉన్నాయి. 16 సచివాలయాలకు 13 వినియోగంలోకి రాగా, మూడు భవనాలు మాత్రం శ్లాబులు వేసి వదిలివేశారు. బిల్లులు మంజూరులో జాప్యం జరగడం వల్లే భవననిర్మాణాలు ముందుకు సాగలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

■ మధ్యలో ఆగిన జంబోషెడ్డు

ఏలూరు టూటౌన్ : వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఆవరణలో నిమ్మకాయల వ్యాపారుల కోసం చేపట్టిన జంబోషెడ్డు నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయాయి. ఏడాది క్రితం ప్రభుత్వం రెండు షెడ్లు నిర్మించేందుకు రూ.3.6 కోట్లు మంజూరు చేసింది. రెండు షెడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉండగా రూ.రెండు కోట్ల విలువైన జంబోషెడు పనులు ప్రారంభించారు. ఈ షెడ్డు నిర్మాణానికి కాంట్రాక్టరు రూ.70 లక్షలు సొంత నిధులు వెచ్చించి ఖర్చు చేశారు. బిల్లులు ప్రభుత్వానికి అధికారులు సీఎఫ్ఎంఎస్ ద్వారా నివేదించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలుపుదల చేశారు. ఇప్పటికే ఉన్న పాతషెడ్లు చాలక ఎంతో మంది రైతులు ఆరుబయట వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ప్రభుత్వం రూ.70లక్షల నిధులు విడుదల చేస్తే మిగిలిన పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్లు సుముఖంగా ఉన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులు పరిశీలించి నిధులు విడుదల చేయడానికి అవకాశం ఉంటుంది. నిమ్మకాయల వ్యాపారులు నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా షెడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


నిమ్మకాయల మార్కెట్లో పిల్లర్ల వద్దే ఆగిన షెడ్


కలరాయునిగూడెంలో అసంపూర్తిగా నిలిచిన రైతుభరోసా కేంద్రం

■ మధ్యలోనే వదిలేశారు..

లింగపాలెం : లింగపాలెం మండలంలో పలు గ్రామాల్లో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు కొన్ని పునాది దశల్లోనే నిలిచిపోగా, కొన్ని అసంపూర్తి నిర్మాణాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. కొన్ని గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు పూర్తయినా వాటిని ప్రజా అవసరాలకు వినియోగించకుండా వదిలివేశారు. కొన్ని గ్రామాల్లో నిర్మాణాలు పునాదుల దశలోనే నిలిచిపోయి, శిథిలావస్థకు చేరుకున్నాయి. ఒక్కొక్క వెల్‌నెస్ సెంటర్‌కు రూ.21 లక్షలు, రైతుభరోసా కేంద్రాలకు రూ.20 లక్షలకు పైగా ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు, ప్రజావసరాలకు వినియోగించకపోవడంతో అవి అసాంఘిక కార్యకలాపాలకు ఆవాసాలుగా మారాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్లు వాటిని పూర్తిస్థాయిలో నిర్మించడం లేదని మండలవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కోడ్ వస్తుందని తెలియగానే నాయకులు కొన్ని భవనాలు నిర్మాణాలు పూర్తికాకుండానే ప్రారంభోత్సవాలు చేసి వదిలేశారు. కలరాయునిగూడెం, రంగాపురం, కొత్తపల్లి, తువ్వచిలుకరాయుడుపాలెం గ్రామాల్లో ఉన్న ఈ భవనాలు అన్నింటిని త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ జగన్నాథరావును వివరణ కోరగా రంగాపురం, కొత్తపల్లి, కలరాయునిగూడెం గ్రామాల్లోని భవనాలకు బిల్లులు సరిగానే చెల్లిస్తున్నామని, కాని రాజకీయ నాయకుల ఒత్తిళ్ళతో కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేసేందుకు రావడం లేదదన్నారు. కాంట్రాక్టర్లు త్వరలో ఈ భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తువ్వచిలుకరాయుడుపాలెం గ్రామంలోని ప్రభుత్వ భవనాల నిర్మాణం కోర్టు పరిధిలో ఉండటం వల్ల ఆలస్యమవుతోందన్నారు. బిల్లులను సక్రమంగా చెల్లిస్తున్నా కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేయటం లేదని ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చామన్నారు.


అసంపూర్తిగా మిగిలిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం

■ ఏళ్లు గడిచినా ముందుకు కదలని నిర్మాణాలు

బుట్టాయగూడెం : ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సిన భవనాలు ఏళ్ల తరబడి నిర్మాణాలు పూర్తికాక అసంపూర్తిగా దర్శనమిస్తు న్నాయి. మండల కేంద్రంలో శివాలయం సమీపంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తికాలేదు. పునాదులు, పిల్లర్లు కట్టి శ్లాబు వేశాక పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. టెండరు వేసిన కాంట్రాక్టరు పనులు చేపట్టాక సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పనులను నిలిపివేశాడు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాలు నిధులు లేక నిలిచిపోయింది.

దొరమామిడిలో పాత పీహెచ్‌సీ భవనం శిథిలావస్థకు చేరడంతో నాడు-నేడులో 2020-2021 సంవత్సరంలో 1.40 కోట్ల రూపాయలతో నూతన భవనం పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు భూమిపూజ పనులు చేశారు. సుమారు రూ.18 లక్షలు ఖర్చు కాగల భవనం పునాది పనులను పూర్తిచేసిన కాంట్రాక్టరు ఆపై బిల్లులు రాకపోవడంతో చేతులెత్తేశాడు. దీంతో మూడేళ్లుగా పీహెచ్‌సీ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. అధికారులు రీటెండరింగ్ ద్వారా మూడుసార్లు టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాలేదు.' దొరమామిడి పీహెచ్‌సీ పరిధిలో అనేక కొండరెడ్డి గ్రామాలు ఉండగా వారంతా ఇదే పీహెచ్‌సీపై ఆధారపడి వైద్యసేవలు పొందుతున్నారు. పాత భవనం శిథిలావస్థకు చేరింది. అధికారులు, ఐటీడీఏ పీవో స్పందించి నిలిచిన పనులను ప్రారంభించి భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ఆదివాసీలకు అందుబాటులోకి తెవాలి' అంటూ న్యూడెమోక్రసీ నాయకుడు సరియం రామ్మోహన్ కోరుతున్నారు.

'పీహెచ్‌సీ భవన నిర్మాణ పనులు పూర్తిచేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పనులు చేయని పాత కాంట్రాక్టరును తొలగించి కొత్తవారికి పనులు అప్పగించడానికి రీటెండరింగ్ పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదు. త్వరలోనే టెండరు పిలిచి పనులు పూర్తి చేస్తా'మని జంగారెడ్డిగూడెం ఆర్‌అండ్‌బీ డీఈ హరికృష్ణ పేర్కొన్నారు.


అసంపూర్తిగా మిగిలిన దొరమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం



విజ్జేశ్వరం హెడ్ స్లూయిజ్ వద్ద స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న ఈఈ దక్షిణామూర్తి

డెల్టా కాల్వలకు సాగు నీటి విడుదల

ధవళేశ్వరం/నిడదవోలు, జూన్ 1 : గోదావరి డెల్టా పరిధిలోని మూడు ప్రధాన పంట కాల్వలకు శనివారం సాగు నీటిని విడుదల చేశారు. ధవళేశ్వరం తూర్పు డెల్టా హెడ్ స్లూయిజ్ వద్ద తూర్పు గోదావరి కలెక్టర్ మాధవీలత, విజ్జేశ్వరం హెడ్ స్లూయిజ్ వద్ద శనివారం పశ్చిమ డెల్టా కాల్వలకు నీటిపారుదల శాఖ ఈఈ ఎం.దక్షిణామూర్తి పూజలు నిర్వహించి స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. గోదావరి మాతకు పసుపు, కుంకుమ, చీర, గాజులు, పూలు సమర్పించి హారతులు ఇచ్చారు. బ్యారేజ్‌ను మామిడి తోరణాలు, అరటి చెట్లతో అలంకరించారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ మొదటిరోజు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, తర్వాత అవసరానికి తగినట్టు పెంచుతామన్నారు. పశ్చిమ డెల్టా పరిధిలోని రైతాంగం సార్వాను త్వరగా ప్రారంభించుకోవడం ద్వారా దాళ్వా కూడా త్వరగా ప్రారంభం అవుతుందన్నారు. గోదావరి డెల్టా సీఈ ఆర్.సతీష్‌కుమార్, ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, హెడ్ వర్క్స్ ఈఈ అర్.కాశీవిశ్వేశ్వరరావు, శెట్టిపేట జేఈ కిరణ్‌కుమార్, నీటి పారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ నాయకులు పాల్గొనలేదు.

నేటి నుంచి స్పెషల్ డ్రైవ్..

- వాహనాల నంబరు ప్లేట్లపై రాతలు, గుర్తులు ఉన్నా కేసులే..
- జిల్లా వ్యాప్తంగా ప్రధాన ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు



ఏలూరు గన్‌బజార్ వద్ద పోలీస్ పికెట్‌ను తనిఖీ చేస్తున్న టూటౌన్ సీఐ ప్రభాకర్

ఏలూరు క్రైం, జూన్ 1 : ఈనెల నాలుగో తేదీన ఓట్ల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తయింది. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం రాకుండా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఇప్పటికే జిల్లా ఎస్పీ అన్ని నియోజకవర్గాల్లోనూ పర్యటించి అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. శాంతి భద్రతల కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కార్డన్ సెర్చ్‌లను కొనసాగిస్తున్నారు. మరోవైపు ఆదివారం నుంచి స్పెషల్ డ్రైవ్‌ను పోలీసులు, రవాణాశాఖ అధికారులు చేపట్టనున్నారు. వాహనాల నంబర్ ప్లేటుపై నంబర్ మినహా ఏమైనా కొటేషన్లు ఉన్నా పార్టీ పేరు, ఎమ్మెల్యే పేర్లు ఉన్నా అలాంటి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి రంగం సిద్ధం చేశారు. స్టిక్కర్లు ఉన్నా ఆ వాహనాలకు జరిమానాలు విధించడానికి చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం నుంచి పికెట్లను నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు సంబంధించి కేసులు నమోదైన ప్రాంతాల్లో పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. పోలీస్ యాక్ట్ 30, సీఆర్పీసీ 144 సెక్షన్ అమలులో ఉండడంతో ఎవరైనా గుమ్మిగూడి ఉన్నా గుంపుగా వెళ్ళినా వారిని అదుపులోకి తీసుకుని బైండోవర్ కేసులు నమోదు చేయడానికి రంగం సిద్ధం చేశారు. ఏలూరులో సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్లను డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో కొనసాగిస్తున్నారు. టూటౌన్ సీఐ ఎం.ప్రభాకర్ శనివారం రాత్రి గన్‌బజార్‌లో ఏర్పాటు చేసి పికెట్లను పరిశీలించి అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. గతంలో ఆ ప్రాంతాల్లో కేసుల్లో ఉన్నవారిని పిలిచి కౌన్సెలింగ్ చేశారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఇప్పటికే ఈవీఎం బాక్సులను భద్రపర్చిన ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడమే కాకుండా ఆ కాలేజీ పైన ఎలాంటి డ్రోన్లు ఎగరడానికి వీలులేదని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. చుట్టు పక్కల ప్రాంతాలకు ఎవ్వరు రాకూడదని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు.

రాజమహేంద్రవరం మునిసిపల్ ఆర్డీగా నాగ నరసింహారావు బాధ్యతలు


బాధ్యతలు స్వీకరించిన నాగ నరసింహారావు

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 1 : రాజమహేంద్రవరం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్‌గా సీహెచ్.నాగ నరసింహారావు నియమితులయ్యారు. మునిసిపల్ ఆర్డీగా పనిచేసిన నాగళ్ళ వీరవెంకట సత్యనారాయణ పదవీ విరమణ కావడంతో ఆయన స్థానంలో కాకినాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ సీహెచ్.నాగనరసింహారావునును ఆర్డీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం రాజమహేంద్రవరం మునిసిపల్ ఆర్డీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. 1999 గ్రూప్-2 బ్యాచ్‌కు చెందిన నాగ నరసింహారావు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో భీమవరం, పాలకొల్లు, కొవ్వూరు, నరసాపురం మునిసిపాలిటీలకు కమిషనర్‌గా సేవలందించారు. కాకినాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఆర్డీ నాగనరసింహారావు మాట్లాడుతూ రాజమహేంద్రవరం మునిసిపల్ ఆర్డీగా అంకితభావంతో సేవలందిస్తానన్నారు. తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో 34 మునిసిపాలిటీలు తన పరిధిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా పలు మునిసిపాలిటీలకు చెందిన కమిషనర్లు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

ఈనెలాఖరు వరకు విజయవాడ వరకే గుంటూరు ఫాస్ట్

నరసాపురం, జూన్ 1: నరసాపురం-గుంటూరు మధ్య నడిచే 17282 ఫాస్ట్ ప్యాసింజర్ శనివారం పునరుద్ధరించారు. ఈ రైలు ఈనెల 30 వరకు విజయవాడ వరకు నడవనుంది. గుంటూరు డివిజన్‌లో ట్రాక్ పనులు చేపడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. నరసాపురంలో ఉదయం ఆరు గంటలకు బయలుదేరే రైలు తిరుగు ప్రయాణంలో విజయవాడలో సాయంత్రం 6.50 గంటలకు బయలుదేరనుంది.


భీమవరం స్పెషల్ జైల్‌ను సందర్శించిన పురుషోత్తమ కుమార్

ముద్దాయిలకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తాం

» జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తమ కుమార్

భీమవరం క్రైం/నరసాపురం టౌన్, జూన్ 1 : న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమతలేని ముద్దాయిలకు మండల సేవాసంస్థ తరఫున ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ సి.పురుషోత్తమ కుమార్ అన్నారు. శనివారం భీమవరం, నరసాపురం స్పెషల్ సబ్ జైళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెయిల్, ష్యూరిటీ వివరాలను సంబంధిత కోర్టు న్యాయమూర్తిని, ముద్దాయి తరుపు న్యాయవాదిని వాకబు చేస్తారు, కేసు విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జైళ్ల పరిసరాలను, ముద్దాయి బ్యారక్‌లను, వంటశాలను, స్టోర్ రూమ్, ఆఫీస్ రూమ్‌లను పరిశీలించారు. ముద్దాయిలకు అందుతున్న భోజన వసతులు, డాక్టర్ విజిట్ విషయాలను జైలు సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్, భీమవరం సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు, ఒకటో అదనపు సివిల్ జడ్జి పి.మనీషా, రెండో అదనపు సివిల్ జడ్జి డి.ధనరాజు, జైలు సూపరింటెండెంట్ డి. వెంకటగిరి, ఉచిత న్యాయవాదులు, సివిల్ జడ్జి వరలక్ష్మి, ఆదనపు సివిల్ జడ్జి శ్రీనివాస్, జైలర్ అప్పారావు, బార్ అసోసియేషన్ సభ్యులు దానయ్యనాయుడు, ఆర్జీ కుమార్, పద్మజా, శిరిషా, చాముండేశ్వరి, ఆనందబాబు, వరలక్ష్మి ఉన్నారు.


పతకాలు సాధించిన విద్యార్థులు

జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఏలూరు విద్యార్థులకు పతకాలు

ఏలూరు స్పోర్ట్స్, జూన్ 1: మహారాష్ట్రలోని తండాలలో ఇటీవల జరిగిన కరాటే కోచింగ్ క్యాంప్, జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో ఏలూరులోని 'ఆంధ్రప్రదేశ్ కసుంజుకు షోటోకాన్ దూ అర్గనైజేషన్ విద్యార్థులు పతకాలు సాధించారని కోచ్ బీఎల్ నారాయణ తెలిపారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జపాన్ నుంచి వచ్చిన గ్రాండ్ మాస్టర్ కోబి యమమ్‌మొరా ఆధ్వర్యంలో పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో తమ విద్యార్థులు పతకాలతో పాటు చాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఓవరాల్ చాంపియన్ రెండోస్థానంలో నిలిచారన్నారు. కరాటే పోటీల్లో టి.జేతవ్వరెడ్డి రజత పతకం, టి.నందీశ్వరరెడ్డి బంగారు, వెండి పతకం, మోహిత్‌సత్యసాయి వెండి, కాంస్య పతకం, పి.భూపతి రెండు వెండి పతకాలు, ఎ.యశస్వి రెండు బంగారు పతకాలు, ఎం.డి.మెహర్ ఉన్నీస రజిత పతకం, బాలాజి రామచంద్ర రెండు రజత పతకాలు, ఎ.వైభవ్ బాలాజి వెండి, రజిత పతకం, ఎస్.రాజు రజిత, వేదాంత్ రెండు రజిత పతకాలు సాధించి నవంబరు 24న దుబాయ్‌లో జరిగే ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు వీరందరిని కమిటీ ఎంపిక చేసిందన్నారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎం.ఈ. బ్రహీంబేగ్, అర్గనైజేషన్ నాయకులు నాగం శివ, కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా జల్లెడ



ఉమ్మడి పశ్చిమ జిల్లాలో తనిఖీలు ముమ్మరం

కౌంటింగ్ సందర్భంగా కార్డన్ సెర్చ్‌లు

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో గ్రామ గ్రామాన వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. మరో రెండు రోజుల్లో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఉండటం, ఇటీవల జిల్లాలో దొంగతనాలు పెరగడంతో పోలీసులు తనిఖీలను అధికం చేశారు. ముఖ్యంగా గ్రామాల్లో రహదారులపై వాహనాలను ఆపి తనిఖీలు చేయడమే కాకుండా ఇంటింటా జల్లెడ పడుతున్నారు.
- పాలకొల్లు


కైకలూరులో వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ సీఐ కృష్ణకుమార్, సిబ్బంది

» రికార్డులు లేని ద్విచక్రవాహనాలు స్వాధీనం
» లబోదిబోమంటున్న వాహనదారులు
» మామూళ్ల మత్తులో సిబ్బంది !
» పొలాల్లో దాచుకుంటున్న వాహనాలు

ఇటీవల కాలంలో ఉమ్మడి పశ్చిమ జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా చిల్లర దొంగతనాలు పెరిగిపోయాయి. గత రెండు నెలల వ్యవధిలోనే ఉమ్మడి పశ్చిమ జిల్లావ్యాప్తంగా పదుల సంఖ్యలో మోటారు సైకిళ్ళు, ఇళ్ల వద్ద నీటి మోటార్లను ఎత్తుకుపోయారు. రైతులు మకాంలో పెంచుకునే కోడి పెట్టలు, పుంజులను ఎత్తుకుపోతున్నారు. సాధారణంగా ప్రతీ ఏటా వేసవిలో చిల్లర దొంగతనాలు పెరుగుతాయి. ఈ ఏడాది చిల్లల దొంగలు మరింతగా రెచ్చిపోయారు. ఎన్నికలు కూడా రావడంతో ఆవారా జనం సంఖ్య మరింత పెరిగిపోయి. మద్యం వంటి వ్యసనాలకు సొమ్ములు లేక దొంగతనాలకు పాల్పడుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పెద్దగా అల్లర్లు లేనప్పటికీ, పల్నాడు ఇంకా పలు ప్రాంతాల్లో రాజకీయపార్టీ శ్రేణులు అల్లర్లకు పాల్పడడంతో పోలీసులు ముందుస్తు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలలో అనుమానం ఉన్నప్రతీ ప్రాంతంలోనూ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఓ ఇంటిలో ద్విచక్రవాహనం ఉంటే సంబంధిత వాహనాల రికార్డులను పరిశీలిస్తున్నారు. సీ-బుక్, నంబర్ ప్లేట్లు లేకుంటే వాహనాలను పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి తమ కూడా ఒక ట్రాన్స్‌పోర్టు వాహనాన్ని ఉంచుకుంటున్నారు. స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను పోలీసు స్టేషన్లకు తరలిస్తున్నారు. అనంతరం సంబంధిత వాహనానికి యజమాని రికార్డులు చూపిస్తే వాహనాన్ని తిరిగి ఇస్తున్నారు. పెట్రో బాంబుల్లాంటివి తయారు చేయకుండా ఇప్పటికే పెట్రోలు బంకుల్లో పెట్రోలు, డీజిల్ చిల్లర విక్రయాలు నిషేధించారు. గుర్తుతెలియని ద్విచక్రవాహనాలను ఉపయోగించుకుని అసాంఘిక కార్యక్రమాలు, అల్లర్లకు పాల్పడే అవకాశాలు ఉండడంతో ముందస్తుగా వాహనాల తనిఖీలు చేపట్టారు.

ఆందోళనలో వాహనదారులు

సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు వినియోగించే వారు వాహన రికార్డులపై పెద్దగా దృష్టి సారించరు. ఏళ్ళ తరబడి బైక్‌కు ఇన్సూరెన్సు లేకున్నా రెన్యువల్ చేయించరు. అధికశాతం వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సులు ఉండవు, ఈ పరిస్థితుల్లో పోలీసులు ఇంటింటికీ తిరిగి వాహనాలపై ఆరా తీస్తుండడంతో ద్విచక్రవాహనదారులు ఆందోళన చెందుతున్నారు. తాము ఫలానా వ్యక్తి వద్ద వాహనం కొనుగోలుచేశామని, సీ-బుక్ ఇంకా తీసుకోలేదని కొంత మంది చెప్పినప్పటికీ ఆ వాహనానికి రికార్డులు లేకపోవడంతో పోలీసులు వాహనాలను స్టేషన్లకు తరలిస్తున్నారు.

నాలుగో తేదీ వరకు తనిఖీలే

ఎన్నికల ఫలితాల కౌంటింగ్ ప్రక్రియ ఈనెల 4వ తేదీన ఉండటంతో మరో రెండు రోజులు తనిఖీలు ఇదేవిధంగా ఉంటాయని పోలీస్ అధికారులు చెబుతున్నారు. తనిఖీలతో పౌరులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. రికార్డులు సరిగా చూపించలేని సందర్భంలో ఆయా వాహనాలను పోలీసు స్టేసన్‌కు తరలించినప్పటికీ రికార్డులు చూపితే వెంటనే వాహనాన్ని ఇస్తున్నామని చెబుతున్నారు.

పొలాల్లో దాచుకుంటున్న బైక్‌లు..

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో గత వారం రోజులుగా తనిఖీలను ముమ్మరం చేయడంతో వాహనదారులు కొంతమంది తమ బైక్‌లను కూడా పోలీసులు తీసుకు వెళతారనే భయంతో పొలాల్లో దాచుకుంటున్నారు. తగినంత అవగాహన లేకపోవడం పోలీసులు ఎంచేస్తారోనన్న భయాందోళనలతో పెద్దగా చదువుకోని వాహన దారులు ఆందోళన చెందుతున్నారు.

సందిట్లో సడేమియా

తనిఖీల పేరుతో జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో కిందిస్థాయి సిబ్బంది మామూళ్ళు వసూళ్ళు చేస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. వాహనదారుడు అమాయకంగా కనిపిస్తే ఏదో ఒక కారణం చూపించి సొమ్ములు లాగుతున్నారని విమర్శలు వినిపిస్తున్నారు.

డ్రైవింగ్ లైసెన్సులపై శ్రద్ధపెట్టాలి

పోలీసులు ఇంటింటికి తిరిగి ద్విచక్రవాహనాలకు రికార్డులు ఉన్నది లేనిది తనిఖీలు చేస్తున్నట్టుగానే సంబంధిత వాహనదారుకు డ్రైవింగ్ లైసెన్సు ఉందో లేదోనని పరిశీలించాలని పలువురు పరిశీలకులు సూచిస్తున్నారు. వాహన దారులు అందరికీ డ్రైవింగ్‌పై (లైసెన్సు) అవగాహన కల్పించి లైసెన్సులు ఇస్తే రహదారులపై ప్రమాదాలు తగ్గుతాయని, పోలీసులు రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారులు దృష్టి పెట్టాలని పలువరు పరిశీలకులు సూచిస్తున్నారు.

అల్లర్లకు పాల్పడితే జైలుకే: ఎస్పీ



ఏలూరు క్రైం, జూన్ 1 : ఎగ్జిట్ పోల్స్ పేరుతో ప్రజలు వివాదాలు, అల్లర్లకు పాల్పడితే జైలుకే అని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు ఎగ్జిట్ పోల్స్, కౌంటింగ్ దృష్ట్యా గ్రామాల్లో వివాదాలు అల్లరి లేకుండా శాంతియుతంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు జిల్లాలో పలు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తూ గ్రామాల్లో శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా సమావేశాలు అనుమతి లేకుండా పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ 4న నిర్వహించనున్న దృష్ట్యా పోలీస్ యాక్ట్ 30, సీఆర్పీసీ 144 సెక్షన్ అమలులో ఉన్నాయని అన్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి నడుచు కోవాలని సూచించారు. ఇతరులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అల్లర్లకు పాల్పడితే వారి సమాచారం 112కు గాని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు గాని తెలియజేయాలన్నారు.

రెండు గంటల్లో ముగిసిన జడ్పీ సమావేశం

» ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రధాన అంశాలపై సమీక్ష
» నాడు-నేడు పనులను పూర్తి చేయండి : జడ్పీటీసీల వినతి
» తాగునీరు, వ్యవసాయం, సాగునీరు, విద్య అంశాలపై చర్చ


జడ్పీ సమావేశానికి హాజరైన తక్కువమంది జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, (ఇన్‌సెట్‌లో) జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ఏలూరుసిటీ, జూన్ 1 : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. శనివారం ఏలూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కేవలం ప్రధాన అంశాలపైనే సమీక్ష నిర్వహించారు. ఉదయం పదకొండు గంటలకు ప్రారంభమైన సమావేశం దాదాపు రెండు గంటల్లోనే ముగిసింది. జిల్లా పరిషత్‌లో మొత్తం 48 మంది జడ్పీటీసీ సభ్యులుండగా సుమారు 23 మంది సమావేశానికి హాజరయ్యారు. పలు ప్రధాన శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో వ్యవసాయం, విద్య, తాగునీరు, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖల అభివృద్ధి అంశాలపై సమీక్ష చేశారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమర్పించారు. జడ్పీటీసీ సభ్యులు నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, తాగునీటి సమస్యలపై చర్చించారు. సాగునీటి విడుదల, వ్యవసాయ శాఖకు సంబంధించి సార్వా సాగు ప్రణాళికను సంబంధిత అధికారులు వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానుండడంతో ఆ శాఖకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులు సమగ్రంగా వివరించారు. ప్రధాన శాఖలకు చెందిన పలు సమస్యలను జడ్పీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం మీద గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సమావేశం తక్కువ సమయంలోనే ముగించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో కేఎస్ఎస్ సుబ్బారావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించిన పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


శ్రీవారి దర్శనానికి క్యూ కాంప్లెక్స్‌లో వేచి ఉన్న భక్తులు

శ్రీవారి సన్నిధిలో భక్తుల కళకళ

ద్వారకాతిరుమల, జూన్ 1: గోవింద నామాలతో చిన్నతిరుమలేశుని క్షేత్రం మార్మోగింది. స్వామికి ఇష్టమైన రోజు కావడంతో శనివారం ఆలయానికి భక్తుల రాకతో కళకళలాడింది. ఆలయానికి దాదాపు 20 వేల మంది పైబడి యాత్రికులు వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించినట్లు ఆలయవర్గాలు అంచనా. ఆలయానికి వచ్చిన పలువురు భక్తులు ముందుగా కేశఖండనశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు. దర్శనానంతరం వారంతా స్వామివారి ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శ్రీవారి సాధారణ దర్శనానికి మూడు గంటల పైబడి సమయం పట్టింది.

సాహస అవార్డు నామినేషన్లకు దరఖాస్తులు

ఏలూరు కలెక్టరేట్, జూన్ 1: భారత యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వశాఖ నుంచి 2023 సంవత్సరానికి జాతీయ సాహస అవార్డు కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నట్లు యువజన సర్వీసులశాఖ సెట్‌వెల్ సీఈవో ఎమ్డీహెచ్ మెహర్‌రాజ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డు కోసం నాలుగు కేటగిరీల్లో భూమిపై, నీటిపై, నావికా సంబంధమైన, వాయు విన్యాసమైన సాహసాల్లో అత్యుత్త మ విజయం సాధించిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. సాహస క్రీడల్లో అంకిత భావంతో నైపుణ్యాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు జీవితకాల సాఫల్యం కింద అవార్డు, ఫెన్సింగ్ నార్గే ప్రతిమ, ధ్రువపత్రం, గ్లేజర్, శారీ, రూ.15 లక్షల నగదు బహుకరిస్తారని తెలిపారు. ఒకే కేటగిరీకి సంబంధించి ఒకే వ్యక్తికి రెండో పర్యాయం ఈ అవార్డు ఇవ్వరన్నారు. ఈ అవార్డు అర్జున్‌అవార్డుకు సమానమన్నారు. అర్జున్ అవార్డు ఇచ్చే సమ యంలోనే ఇదే అవార్డు అందజేస్తామన్నారు. ఈనెల 16వ తేదీలోగా టోర్న మెంట్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారానికి 94909 38012 నంబరులో సంప్రదించాలన్నారు.

వరి విత్తనాల గొడౌన్‌పై విజిలెన్స్ దాడి

ఆచంట, జూన్ 1 : రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు శనివారం విజిలెన్స్ అధికారులు పెనుగొండ మండలం చినమల్లంలో ఉన్న ఎస్ఎస్ శ్రీధాన్యలక్ష్మి సీడ్స్‌నకు సంబంధించి ఎటువంటి అనుమతులు లేకుండా ఆచంటలో ఉన్న గొడౌన్‌లో విజిలెన్స్ అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. సుమారు 51 లక్షల 80 వేల 400 విలువ గల 2,590 క్వింటాళ్లకు ఎటువంటి అనుమతులు లేని వరి విత్తనాలు గుర్తించి యజమాని దమ్మా రవీంద్రపై కేసు నమోదు చేశామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ వ్యవసాయాధికారి పి.సురేష్, విజిలెన్స్ ఎస్ఐ సీహెచ్ రంజిత్ కుమార్, విజిలెన్స్ ఏఈ ఎం. రూపేష్‌వర్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి జి.సత్యనారాయణ తదితరులున్నారు.

క్రైం సమాచారం

ఉరి వేసుకుని గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య


మృతదేహం

పెంటపాడు, జూన్ 1 : మండలంలోని దర్శిపర్రు శివారు బిళ్ళగుంట గ్రామంలోని పొలాల్లో ఉన్న ఒక చెట్టుకు శనివారం గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శీలం శంకర్ తెలిపారు. చనిపోయిన వ్యక్తికి సుమారు40-45 మధ్య వయస్సు ఉంటుందని, లుంగీ, చొక్కా ధరించి ఉన్నాడన్నారు. ప్రస్తుతం మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచామన్నారు. ఎవరైనా తెలిసిన వారంటే పెంటపాడు పోలీస్‌స్టేషన్‌లో లేదా 94407 96613 నంబరుకు సంప్రదించాలని కోరారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

ద్వారకాతిరుమల, జూన్ 1 : తీవ్ర అనారోగ్యానికి గురైన ఓ యువకుడు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన తిమ్మాపురంలో జరిగింది. వివరాలివి.. గ్రామానికి చెందిన యడ్లపల్లి సతీష్(30) నల్లజర్ల మండలం చోడవరంలోని అత్తారింట్లో ఉంటున్నాడు. జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్న అతడు గత కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గత నెల 30వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో పని ముగించుకుని తన తండ్రిని చూసేందుకు వెళ్తున్నానని చెప్పి తిమ్మాపురం వచ్చాడు. 31 న పురుగుల మందు తాగి గ్రామంలోని పొలం గట్టుపై పడి ఉన్నాడు. స్థానికులు, బంధువులు అతడిని వైద్యం కోసం భీమడోలు ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందాడు. దీనిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

లారీని ఢీకొట్టిన ఆటో

» ఒకరి మృతి.. ఐదుగురికి గాయాలు


జీలుగుమిల్లిలో హైవేపై లారీ ఢీకొన్న ఆటో

జీలుగుమిల్లి, జూన్ 1 : జీలుగుమిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెం నుంచి అశ్వారావుపేట వైపు జాతీయ రహదారిపై వెళుతున్న ప్యాసింజర్ ఆటో ప్రమాదవశాత్తు విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురిలో డి.రాంబాబు (60) తీవ్ర గాయాలు పాలయ్యాడు, మిగిలిన ఐదుగురికి స్వల్ప గాయాలు కాగా వారిని తెలంగాణ రాష్ట్రం ఖమ్మం ఆస్పత్రికి తరలి స్తుండగా రాంబాబు మార్గ మధ్యలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ వి.చంద్రశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మృతుడి ఆచూకీ లభ్యం

ఏలూరు క్రైం, జూన్ 1 : మృతుడి ఆచూకీ లభ్యమైంది. శుక్రవారం నగర శివారు ఆశ్రం ఆసుపత్రి సమీపంలో జాతీయ రహదారి పక్కన పడి ఉన్న మృతి చెందిన వ్యక్తిని సిద్ధార్థ(30)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాలివి.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన సిద్ధార్థ కొంతకాలంగా రాజమహేంద్రవరంలో ఉంటూ ఓ బేకరీలో పనిచేస్తున్నాడు. ఇంకా వివాహం కాలేదు. రెండు రోజుల క్రితం ఇంటికి వెళతానని బేకరీ నిర్వాహకులకు చెప్పి కర్ణాటకకు బయలుదేరిన వ్యక్తి ఆశ్రం ఆసుపత్రి సమీపంలో మృతి చెందాడు. ఏదైనా అనారోగ్యానికి గురై మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. రూరల్ ఎస్ఐ రాజారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేచీకటితో స్కూటర్ నడిపిన వ్యక్తి

» ఎదురుగా వస్తున్న దంపతుల బైక్‌కు ఢీ
» భార్య మృతి.. భర్తకు, ఢీకొన్న వ్యక్తికి గాయాలు


మృతి చెందిన సత్యవతి, గాయాలైన అంజయ్య, రాము

ఏలూరు క్రైం, జూన్ 1 : షాపింగ్ చేసుకుని మోటారు సైకిల్‌పై వెళ్తున్న దంపతులను ఎదురుగా స్కూటర్‌పై వస్తున్న ఓ వ్యక్తి అతివేగంగా ఢీ కొనడంతో బైక్‌పై వెనుక కూర్చున్న భార్య మరణించగా, భర్త తీవ్ర గాయాల పాలయ్యాడు. ఢీ కొన్ని వ్యక్తి కూడా తీవ్ర గాయాల పాలయ్యాడు. దెందులూరు మండలం శ్రీరామవరానికి చెందిన యర్రా అంజియ్య(33), అతడి భార్య సత్యవతికి (32)కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆశ్రం ఆసుపత్రిలో గార్డెనింగ్ పనుల నిమిత్తం రోజు వారీ కూలీలుగా పనిచేస్తున్నారు. వారి కుమారుడు కూడా అక్కడే పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం పనులు ముగించుకుని అంజియ్య అతడి భార్యతో కలిసి మోటారు సైకిల్‌పై ఏలూరు షాపింగ్‌కు వెళ్లి తిరిగి రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్తుండగా ఏలూరులోని గూడ్స్‌షెడ్ రోడ్డు వద్ద ఎదురుగా స్కూటర్‌పై ఏలూరు జెనర్ధీపేటనకు చెందిన పోలాని రాము వేగంగా వచ్చి ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలకు గురై కొట్టుమిట్టాడుతుండగా సమాచారం అందుకున్న టూటౌన్ సీఐ ప్రభాకర్ సిబ్బందితో వెళ్ళి క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి అత్యవసర విభాగపు వైద్యులు పరీక్షించి సత్యవతి మృతి చెందిందని నిర్ధారించారు. అంజియ్య, రాము తీవ్ర గాయాల పాలయ్యారు. రాము ఆటోనగర్‌లో లారీ కమాన్ ప్లేట్ల వర్క్ చేస్తాడని అతడికి రేచీకటి ఉందని. చీకటిపడితే కళ్లు కనిపించవని ప్రతి రోజు చీకటి పడకుండానే ఇంటికి చేరుకుంటాడని, అక్కడ పని ఉండడం వల్ల ఆలస్యంగా బయలుదేరాడని కళ్లు కనపడకపోవడం వల్ల ప్రమాదం జరిగినట్లుగా గుర్తించారు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

గోదావరిలో దూకి తాగుబోతు హల్‌చల్

» గంటన్నర పాటు ఉత్కంఠ.. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్

పోలవరం, జూన్ 1 : పట్టిసీమ ఫెర్రీ రేవులో శనివారం రాత్రి ఒక తాగుబోతు గోదావరిలో స్నానానికి దిగి గల్లంతయినట్టు నటించి హల్‌చల్ చేశాడు. ఆ వ్యక్తి చనిపోయాడా, కొట్టుకుపోయాడా అని దాదాపు గంటన్నరపాటు ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. వివరాలివి.. కొయ్యలగూడెంకు చెందిన ఎడ్లబండి నడిపే యువకుడు ఇంటి వద్ద గొడవపడి తాపీపని చేసే మరో స్నేహితుడితో కలిసి కొత్తపట్టిసీమలో ఉన్న బావ ఇంటికి వెళ్లి వస్తూ రాత్రి తొమ్మిది గంటలకు మద్యం తాగారు. సదరు యువకుడు పట్టిసీమ ఫెర్రీ రేవులో స్నానానికి దిగి కనిపించకుండా పోవడంతో వెంట వచ్చిన స్నేహితుడు భయాందోళనకు గురయ్యాడు. గమనించిన స్థానిక యువకులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ పవన్‌కుమార్, నలుగురు పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో గల్లంతయ్యాడనుకునే వ్యక్తి మరో రేవు నుంచి ఫెర్రీరేవుకి చేరుకోవడంతో అక్కడి జనం ఊపిరిపీల్చుకున్నారు. సదరు యువకుడితో పాటు స్నేహితుడికి ఎస్ఐ కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించి అతడిని బంధువులకు అప్పగించారు.

ఆబోతుల స్వైరవిహారం

» భయాందోళనలో ప్రజలు


గణపవరం సెంటర్‌లో..

గణపవరం, జూన్ 1: గణపవరం శేషమహల్ సెంటర్‌లో ఆబోతులు స్వైరవిహారం చేశాయి. ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గణపవరం, భీమవరం ప్రధాన రహదారిపై స్థానిక శేషమహల్ థియేటర్ సెంటర్‌లో శనివారం మధ్యాహ్నం ఆబోతులు కుమ్ములాడుకున్నాయి. ఈ మేరకు సుమారు అరగంటపైనే రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆబోతులు నిత్యం పూల, పండ్లు, కూరగాయల దుకాణాల్లో చొరబడి తినేస్తుండడంతో నష్టపోతున్నామని వ్యాపారులు వాపోతున్నారు. గణపవరం సెంటర్‌లో బస్సుల కోసం నిలబడిన ప్రయాణికులపై కూడా దాడి చేయడంతో గాయాలపాలవుతున్నారు. ఆవులు, ఆబోతులను రహదారులపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులు, పోలీసులకు పలుమార్లు విన్నవించినప్పటికి పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల నిబంధనలు తుంగలోకి..

» బాటిళ్లు, ప్లాస్టిక్ డబ్బాలలో పెట్రో, డీజిల్ అమ్మకాలు


ద్వారకాతిరుమల పెట్రోల్ బంక్‌లో..

ద్వారకాతిరుమల, జూన్ 1: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు వరకు వాహనాలకు మాత్రమే పెట్రోల్, డీజిల్ పోయాలన్న ఎన్నికల సంఘ నిబంధనలను స్థానిక పెట్రోల్ బంక్ యజమానులు తుంగలోకి తొక్కుతున్నారు. ద్వారకాతిరుమలలోని పలు పెట్రోలు బంక్‌లలో పెట్రోల్, డీజిల్ విక్రయాలు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా జరుపుతున్నారు. తమ స్వలాభం కోసం బాటిళ్లు, ప్లాస్టిక్ డబ్బాలలో నింపుతూ విక్రయాలు జరుపుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పెట్రో అమ్మకాలు యథావిధిగా జరుగుతున్నాయి. ఇదేమిటని ప్రశ్నిస్తే బంక్ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.


కొయ్యలగూడెం ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


బుట్టాయగూడెంలో ఏకాహం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు


పెదపాడులో స్వామివారి చిత్రపటాన్ని చింతమనేనికి అందజేస్తున్న ఆలయ అర్చకులు


చింతలపూడిలో పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. తెల్లవారుజాము నుంచి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకుంటూ భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.

ఏలూరు కార్పొరేషన్, జూన్ 1 : హనుమజ్జయంతి సందర్భంగా సత్రంపాడులోని అంబికాదేవి ఆలయ ప్రాంగణంలోని వీరాంజనేయస్వామికి వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. అగ్రహారం, గజవల్లివారిచెరువు, ఎస్‌ఆర్‌పేట, వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్‌ల పరిధిలోని రామాలయాలు ఆంజనేయస్వామి ఆలయాలలో భక్తులు పూజలు జరిపారు.

● ఏలూరు కల్చరల్ : ఏలూరు రూరల్ మొండికోడులో 20 అడుగుల ఆంజనేయస్వామి నిలువెత్తు విగ్రహం వద్ద భక్తులు పూజలు చేశారు. ఏలూరు ఎంపీపీ పెనుమచ్చ శ్రీనివాసరాజు, సంతోషి మాత ఫీడ్స్ నీడ్స్ అధినేత శ్రీకాంత్‌వర్మ ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు. మాదేపల్లి, కోటేశ్వర దుర్గాపురం, ప్రత్తికోడలంక, పైడిచింతపాడులో ఉన్న ఆంజనేయస్వామి ఆలయాలలో ఉదయం తిరుమంజనం, ద్రావిడ ప్రబంధ పారాయణం, పంచామృతాభిషేకం, సహస్రనాగవల్లి అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● దెందులూరు మండలంలో హనుమంత్ జయంతి సందర్భంగా తమలపాకులు, సింధూరంతో హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దెందులూరులోని వీరమచినేని శివాజీ కల్యాణ మండపం సమీపంలోని ఆలయంలో జయంతి వేడుకలను ఆలయ చైర్మన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు దేవాలయాల్లో కోలాటం, భజనలు, భారీ అన్నసమారాధనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

● పెదపాడు అప్పనవీడులోని అభయాంజనేయస్వామిని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతమనేనికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలతో పాటుగా స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. ఉదయం స్వామివారికి వివిధ నదీజలాలతో అభిషేకం, తులసీమాలతో విశేషాలంకరణ, పూజలను నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

● బుట్టాయగూడెం మండలంలోపి భక్తాంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ఏకాహం, హనుమత్ చాలీషా పారాయణం నిర్వహించారు. ఏకాహం ఉత్సవంలో కరాటం శ్రీకాంత్ దంపంతులు పాల్గొన్నారు. బుట్టాయగూడెంలో ఈ నెల 8వ తేదీ వరకు కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. భక్తులు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

● పోలవరం మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. తమలపాకుల పూజ, హనుమాన్ చాలీసా తదితర పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు పానకాలు, అప్పాలు, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. భారీ అన్న సమారాధనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు పైడిపల్లి ఫణికుమార్ శర్మ ఆర్యవైశ్య సంఘం నాయకులు మండవల్లి నాగవీరభద్రరావు, మండవల్లి శ్రీనివాసరావు, బచ్చు శాంతారావు, మండవల్లి బాబ్జీ, మద్దుపోశీ నాగేశ్వరరావు, మెగా కంపెనీ జీఎం గంగాధర్, వలవల పవన్ నంగిసీడి బాల, పెంటపాటి ప్రసాద్, పాండు పాల్గొన్నారు.

● కొయ్యలగూడెం మండలంలో హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద బారులు తీరారు. కొయ్యలగూడెం ఆంజనేయస్వామి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.


ఏలూరు సత్రంపాడులోని వీరాంజనేయస్వామికి కూరగాయలతో అలంకారం

● ఉంగుటూరు మండలంలోని ఆంజనేయ స్వామి ఆలయాలలో హనుమజ్జయంతిని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించారు. కైకరం వేణుగోపాల స్వామి ఆలయంలో గీతామృత వాహిని సత్సంగ్ ఆధ్వర్యంలో మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. చేబ్రోలులో వేంచేసి ఉన్న ఆంజనేయస్వామి వారి ఆలయం ప్రాంగణంలో కైకరం గ్రామానికి చెందిన కమ్ముల గోపి ఆర్థిక సాయంతో భారీ అన్న సమారాధన నిర్వహించారు.

● ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్ర ఉపాలయమైన ఆంజనేయస్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, పండితులు స్వామిని విశేష పుష్పాలంకరణలు చేశారు. ముందుగా ఆలయాన్ని మామిడి తోరణాలు అరటి బోదెలతో అలంకరించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

● లింగపాలెం మండలంలోని అభయాంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు.

● కుక్కునూరు మండలంలోని అభయాంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామికి అభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజలు, సింధూరంతో శ్రీరామ అని రాసిన తమలపాకులతో భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

● కామవరపుకోట మండలంలోని రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల వద్ద భక్తులు విశేష పూజలు అభిషేకాలు, అర్చనలు, హోమాలు, ఆకుపూజలు జరిపారు. హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. ఆంజనేయస్వామి నామస్మరణతో ఆలయాలన్నీ మార్మోగాయి.

● జీలుగుమిలిలోని అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీసువర్చల సమేత హనుమాన్ స్వామి ఉత్సవ మూర్తుల కల్యాణం శాస్త్రోక్తంగా జరిపారు. రౌతుగూడెం, ములగలంపల్లి, లక్ష్మీపురం, పాములవారిగూడెం గ్రామాల్లో హనుమజ్జయంతిలో భక్తులు పాల్గొన్నారు.

● టి.నరసాపురంలోని కృష్ణాపురంలో పంచముఖ హనుమాన్ దేవాలయంలో బంజారా భజరంగీ భేరి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్న సమారాధన నిర్వహించారు. వైసీపీ ఏలూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు, మంగపతి యాదవ్, భూక్యా వేణుగోపాల్, జరభల చందానాయక్, ఆచంట సీతా రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

● పెదవేగి: హనుమజ్జయంతిని పురస్కరించుకుని మండలంలో ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అన్న సమారాధనలు నిర్వహించారు.

● చింతలపూడి మారుతీనగర్‌లో భక్తాంజనేయస్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు, అర్చనలు, పూజలు జరిపారు. పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. పాత బస్టాండు, వెలమపేటలోని ఆలయాల్లో మహిళలు పూజలు చేశారు.


ద్వారకాతిరుమలలో..


జీలుగుమిల్లిలో..


పోలవరం ప్రాజెక్టు ఆంజనేయస్వామి


మొండికోడు ఆంజనేయస్వామి


కామవరపుకోటలో...


ఏలూరు గజవల్లివారిచెరువు వద్ద



పెదవేగిలో..


టి.నరసాపురంలో పేదలకు దుప్పట్ల పంపిణీ


దెందులూరులో స్వామి సన్నిధిలో భక్తులు

ప్రశాంతంగా పది సప్లిమెంటరీ పరీక్షలు

ఏలూరు రూరల్, జూన్ 1: పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో శనివారం జరిగిన పరీక్షకు 307కి 249 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 58 మంది గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ తెలుగు పరీక్షకు 189కి 167మంది హాజరుకాగా, 22 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

పోలవరం ప్రాజెక్టుతో ఆదివాసీయులకు అన్యాయం

వేలేరుపాడు, జూన్ 1: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తున్నారని సీపీఐఎంఎల్ ప్రజాపంద జిల్లా కార్యదర్శి ఎస్‌కే గౌస్ ధ్వజమెత్తారు. ఆదివాసీల జీవితాలతో ఆటలాడుకోవడం దారుణమన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ నష్టపరిహారం పూర్తి స్థాయిలో ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సీపీఐఎంఎల్ ప్రజాపంద గిరిజన నాయకులు కట్టం వీరాస్వామి, తెల్లం సీత, చిచ్చడి రాజులు, ఎస్‌కే.మున్ని, కామరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయాలలో విజ్ఞాన పుస్తకాలు

లింగపాలెం, జూన్ 1: గ్రంథాలయాల్లో పలు విజ్ఞాన సంబంధమైన పుస్తకాలు ఉంటాయని గ్రంథాలయాధికారి సీహెచ్ వెంకటరమణ తెలిపారు. ధర్మాజిగూడెంలో వేసవి శిక్షణ తరగతుల సందర్భంగా వెంకటరమణ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు పలు నీతి కథలను బోధించి, పోటీ పరీక్షలు నిర్వహించి, చెస్, మైండ్ మెమోరీ గేమ్స్ ఆడించారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్‌పర్సన్స్ ఏపీ నారాయణ, ఎం.జ్యోతిప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం రీసోర్స్‌పర్సన్ డి.శ్రీవల్లీ విద్యార్థులతో ఆధ్యాత్మిక కథలు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, నీతి కథల పుస్తకాలు చదివించారు. నేను ఒక చెట్టును అనే అంశం పై చిన్నారుల చేత నాటక ప్రదర్శనలో శిక్షణ అందించారు. కల్యాణి, మహీదర్, క్రాంతికుమార్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

30న రాష్ట్ర చర్మకారుల సదస్సు

ఏలూరు రూరల్, జూన్ 1:రాష్ట్ర చర్మకారుల సదస్సు ఈ నెల 30వ తేదీన ఏలూరులో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొలిమేర హరికృష్ణ తెలిపారు. సంఘ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చర్మకారుల సంక్షేమ సంఘం స్థాపించి 30 ఏళ్ల పూర్తి అయిందన్నారు. ఫిబ్రవరి, మార్చిలో నిర్వహించాల్సిన ఈ సదస్సును ఎన్నికల కారణంగా ఈ నెలాఖరులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు టి.లక్ష్మణ్, జొన్నకూటి రవి, ఎం.రమేష్, పొలిమేర రాజు, కె.రాజేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే సహించం

ఏలూరు రూరల్, జూన్ 1: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు దశలవారీగా ఆంక్షలు పెడుతూ గ్రామీణ కూలీలకు కేంద్రప్రభుత్వం అన్యాయం చేసిందని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి ఆరోపించారు. మాదేపల్లిలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలను శనివారం ఎ.రవి, జె.గోపి కలిసి సమస్యలడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు తగ్గిస్తూ ఆంక్షలు పెంచటం అన్యాయమన్నారు.

దొంగిలించిన పొగాకు కొనుగోలుపై ఫిర్యాదు

జీలుగుమిల్లి, జూన్ 1 : ములగలంపల్లి సమీప గ్రామాల్లో కొందరు రైతుల పొలాల్లో పొగాకు అక్రమంగా దొంగిలించి అమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో రాత్రి సమయంలో కొందరు పంట పొలాల్లో పొగాకుతో రైతులకు పట్టుబడ్డారు. ఈ విషయమై వారిని నిలదీస్తే స్థానికంగా ఓ పొగాకు రైతు తాము తెచ్చిన పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్జీనియా పొగాకు కిలో రూ.330 మార్కెట్ ధర పలుకుతుంది. దీంతో ములగలం పల్లి సమీపంలో కొందరు రాత్రుళ్లు పొగాకు పంటను (ఆకులు) రెలిచి గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ఈ విషయమై జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ వద్ద ములగలంపల్లి గ్రామ రైతులు మొరపెట్టుకున్నారు. అక్రమ పొగాకు కొనుగోళ్లు జరక్కుండా పొగాకు పంట దొంగిలించకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు అవగాహన

భీమడోలు, జూన్ 1 : స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు పోషక పదార్థాలతో కూడిన భోజన తయారీ, అగ్ని ప్రమాదాలు, గ్యాస్ ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎంఈవో శ్రీనివాసరావు, భోజన పథకం జిల్లా కో ఆర్డినేటర్ గౌస్ మొహిద్దీన్, శానిటేషన్ కో ఆర్డినేటర్ కుమార్, ఎంఈవో-2 పాల్గొన్నారు.

వీడియో గ్రాఫర్ల వినతి

చింతలపూడి, జూన్ 1: ఎన్నికల విధుల్లో పని చేసిన తమకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రూ.2,350 చొప్పున మంజూరు చేయాలని చింతలపూడి రిటర్నింగ్ అధికారికి వీడియో గ్రాఫర్ సంఘం సభ్యులు శనివారం వినతిపత్రం అందజేశారు. 12 గంటల పనికి రూ.2,350 ఇప్పించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించినట్లు సంఘం నాయకులు ఎంఏ చిన్నా తెలిపారు.

ఉపాధి హామీ పనుల్లో వివాదం

దెందులూరు, జూన్ 1 : ఉపాధి హామీ పథకం పనుల్లో చిన్న గొడవగా ప్రారంభమై రెండు రెండు పార్టీల మధ్య జరిగే తగాదలా మారి పోయిన ఉదంతం దెందులూరు మండలంలో చోటుచేసుకుంది. రామారావుగూడెంలోని మలక చర్ల పరిధిలోని రావిచెట్టు చెరువులో బీసీ సామ జీక వర్గం వారు, పెచ్చెడుకుంట చెరువులో దళిత వర్గాలకు చెందిన కొంత మంది కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. రామారావుగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ కొత్తపల్లి వెంకట రమణ బీసీలు పనులు చేసే చెరువు వద్దకు వచ్చి వాతావరణం చల్లగా ఉందని కొద్ది సమయం పనులు చేయాలని తాను మస్తరు వేయాల్సి ఉందని కూలీలను కోరాడు. అయితే పక్కనే అధికార పార్టీకి చెందిన వారు ఉపాధి పని ముగించుకుని వెళ్లి పోతుండడంతో వారు వెళ్లి పోతున్నారు.. మేము మాత్రం ఉండాలా టీడీపీకి చెందిన వారిని మాత్రమే ఉంచుతావా అని కూలీ వి.శ్రీను అనడంతో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణకు శ్రీనుకు మధ్య చిన్న పాటి వాగ్వివాదం జరిగింది. దీంతో ఇరువు రూ ఒకరినొకరూ తొసుకోవడంతో ఇతర కూలీలు వారిని విడదీశారు. విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ బంధువులు, అధికార పార్టీకి చెందిన కొంత మందికి ఫోన్ చేసి ఫీల్డ్ అసిస్టెంట్‌ను టీడీపీ వాళ్లు కొట్టారని గాలి ప్రచారం చేయడంతో వారు పదుల సంఖ్యలో ఒక్క సారిగా వచ్చి కూలీ శ్రీనుపై దాడి చేశారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణతో పాటు కూలీ శ్రీనుకు దెబ్బలు తగిలాయి. ఈ నేపథ్యంలో ఇరు వూరు ఒకరిపై ఒకరూ దాడి చేశారని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరి ఎమ్మెల్సీ కేసు ఫిర్యాదు చేసుకున్నారు. చిన్న సమస్యకు రాజకీయం తోడు కావడంతో రాజకీయ రంగు పులుము కుంది. ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణను వైసీపీ నేత గ్రామ సర్పంచ్ పర్తనేని శ్రావణీసుధీర్ పరమర్శించారు. ఇటు టీడీపీ నేతలు శ్రీనును పరమర్శించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

పోలవరం, జూన్ 1 : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని విధిగా పాటించాలని డీఎస్పీ సురేష్ కుమార్ రెడ్డి సూచించారు. పోలవరంలోని ఏటిగట్టు సెంటర్‌లో శనివారం పోలీస్ పికెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి శాంతి భద్రతల పరిరక్షణ విషయంపై మైకు ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. సీఐ మధుబాబు, ఎస్ఐ పవన్‌కుమార్, రైటర్ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

● ఉంగుటూరు: నియోజవర్గంలోని నారాయణపురం గ్రామంలో నిడమర్రు పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. నిడమర్రు సీఐ మోగంటి వెంకట సుభాష్, నిడమర్రు, చేబ్రోలు ఎస్ఐలు పాల్గొన్నారు. అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉందని కౌంటింగ్‌కు ముందు తర్వాత హింసను ప్రేరేపించవద్దని ట్రైనీ డీఎస్పీ విద్యారెడ్డి కోరారు. ఏ రాజకీయ పార్టీ విజయోత్సవాలు నిర్వహించవద్దన్నారు. ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు.


ఏటిగట్టు వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

● కుక్కునూరు : ఎగ్జిట్ పోల్ విడుదల సందర్భంగా ఈ నెల ఐదో తేదీ వరకు గ్రామాల్లో 144 సెక్షన్ అమలవుతుందని కుక్కునూరు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. గ్రామాల్లోని దుకాణాలు, టీ సెంటర్లు, హోటల్ యాజమానులు 144 సెక్షన్ అమలయ్యేలా చూడాలని సూచించారు. ప్రధాన కూడళ్లలో రాజకీయాల మాట్లాడటం, అభ్యర్థి గెలుపు ఓటముల పై వాగ్వివాదం చేయడం, ఘర్షణలకు పాల్పడితే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

డ్వాక్రా మహిళల ఆందోళన

లింగపాలెం, జూన్ 1: పొదుపు ఖాతాల్లోని నగదు తమకు తెలియకుండా వెలుగు సీఏ వాడుకున్నారంటూ డ్వాక్రా మహిళలు ఆరోపించారు. మఠంగూడెంలో డ్వాక్రా మహిళలు ధర్మాజిగూడెంలోని స్టేట్ బ్యాంకులో తమ పొదుపు ఖాతాల్లోని నిధులను వెలుగు సీఏ తమకు తెలియకుండా డ్రా చేసిందని మండిపడ్డారు. తాము బ్యాంకు వద్దకు వెళ్లి అధికారులను అడగ్గా, వారు వెలుగు ఆఫీస్‌లోనే తేల్చుకోవాలన్నారని డ్వాక్రా మహిళలు చెబుతున్నారు. వారు తమ ఖాతాలకు సంబంధించి స్టేట్‌మెంట్‌ను తీసుకుని వెలుగు ఏపీఎం కమలను సంప్రదించగా సీఏ ఆత్మహత్యాయత్నం చేసిందని, ఆమె రాగానే విచారణ జరిపి నిధులను డ్వాక్రా మహిళల ఖాతాలో జమ చేస్తామన్నారని తెలిపారన్నారు. సుమారు పదికి పైగా డ్వాక్రా గ్రూపుల పొదుపు ఖాతాల నిధులను వేరే ఖాతాలకు మళ్లించినట్లు వారు చెబుతున్నారు. వెలుగు ఏపీఎం కమలకు ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. ఏపీఎం కమల మాట్లాడుతూ పొదుపు ఖాతాల్లోని నగదు దుర్వినియోగం అయినట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

7న పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ఏలూరు రూరల్, జూన్ 1: పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ నెల ఏడో తేదీన విజయవాడలోని హోటల్ ఐలాపురం స్మార్ట్ రోడ్డులోని ఆశిష్ ఈవెంట్స్‌లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు పువ్వల ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా కృష్ణయ్య అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాలోని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరుకావాలని కోరారు. విద్యారంగ సమస్యలపై సమావేశంలో చర్చ జరుగుతుందన్నారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా సమస్యలను ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలిపేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వ్యర్థాల నిర్వహణతోనే పర్యావరణానికి రక్షణ


పేపర్ బ్యాగ్‌ను ఆవిష్కరిస్తున్న న్యాయాధికారులు, అధికారులు

ఏలూరు క్రైం, జూన్ 1 : వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలోనే నిర్వహణ చేయాలని దీని వలన పర్యావరణాన్ని కాపాడు కోవచ్చునని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేకేవీ బులికృష్ణ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ ఆదేశాలతో ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ అంశంపై వివిధ శాఖల అధికారులతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బులికృష్ణ, అదనపు మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు, డీఎంహెచ్‌ఓ డిప్యూటీ డెమో నాగరత్నం, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ కూనా కృష్ణారావు మాట్లాడారు. తదనంతరం ఏపీ పొల్యూషన్ బోర్డు జ్యూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు, కార్యక్రమంలో వివిధ హాస్పటల్స్, పరిశ్రమల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపులో నిబంధనలు పాటించాల్సిందే

జేసీ లావణ్యవేణి

పెదవేగి, జూన్ 1 : ఓట్ల లెక్కింపు సమయంలో నిబంధనలు పాటించాలని జేసీ బి.లావణ్యవేణి అన్నారు. దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థులు, ఆయా పార్టీల చీఫ్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బందికి దెందులూరు ఆర్వో కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించి, ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన నియమ, నిబంధనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌంటింగ్ ఏజెంట్లు జూన్ నాలుగో తేదీ ఉదయం ఏడు గంటలలోగా గుర్తింపు కార్డులతో కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావడానికి అనుమతి లేదన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించకూడదని, బాణసంచా కాల్చడం, మద్యం విక్రయించడం నిషేధించామన్నారు. అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఉదయం ఆరు గంటలకే కౌంటింగ్ కేంద్రాలకి చేరుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లు, వీవీపాట్‌లు సీలువేసి, జిల్లా ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లో అప్పగించాలని లావణ్యవేణి పేర్కొన్నారు. సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

అధికారుల ఉదాసీనతతో రైతుల అవస్థలు

పెదవేగి, జూన్ 1 : అధికారుల ఉదాసీనత రైతులను అవస్థల పాల్జేస్తుందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండిపడ్డారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, అందులోని రాగివైరును దోచుకుపోతున్నారని, ఫిర్యాదులు చేసినా విద్యుత్ శాఖాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు రైతుల చింతమనేని దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన విద్యుత్ శాఖాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైన చోట తక్షణం కొత్తవి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చింతమనేని మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలను పట్టుకోవడంలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మొద్దు నిద్రలో ఉన్న విద్యుత్ శాఖా మంత్రి ఉన్న రెండు రోజులైనా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ప్రభాకర్ హితవు పలికారు.

గ్రామాల్లో శానిటేషన్ చేపట్టాలి

చింతలపూడి, జూన్ 1: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండలంలో శానిటేషన్ చర్యలు చేపట్టాలని, ఆరోగ్య సిబ్బంది ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ బి.రాంబాబు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీ పై ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పలు గ్రామాల్లో కుక్కల బెడద ఉందని, సమాచారం వస్తుందని ఆయా పంచాయతీలు ఇందుకు సంబంధించి వివరాలు జిల్లా కలెక్టర్‌కు నివేదించాలన్నారు. ఎంపీడీవో రాటాలు, పలు శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకం


పాములవారిగూడెం కాలువ సమీపంలో జేసీబీతో తవ్వుతున్న మట్టి

జీలుగుమిల్లి, జూన్ 1 : ఎన్నికల ఫలితాలు వెల్లడించేందుకు పలు శాఖల అధికారులు తలమునకలై ఉన్న తరుణంలో ఇదే అదునుగా భావించి కొందరు అక్రమ మట్టి త్వకాలకు తెర తీశారు. ములగలపల్లిలో లేఅవుట్ వేసేందుకు శనివారం మట్టి తవ్వకాలు జరిపారు. మరోవైపు పాముల వారిగూడెం సమీప కాలువ వద్ద జేసీబీతో మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. కూతవేటు దూరంలో గంగన్నగూడెం గ్రామ శివారులో జేసీబీతో చెరువులో మట్టి ట్రాక్టర్లపై వేసి తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఒక్క అధికారి కన్నెత్తి చూడటం లేదు. ఈ విషయమై ఐటీడీఏ మైనర్ ఇరిగేషన్ ఏఈ సురేష్ మాట్లాడుతూ కొన్ని నెలలుగా మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు. సమస్య తమ దృష్టికి వస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

మట్టి తవ్వకాలకు అనుమతుల్లేవు

పెదపాడు, జూన్ 1 : మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి తవ్వకాలు చేపడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేసి వారిపై శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని పెదపాడు తహసీల్దారు భావన్నారాయణ హెచ్చరించారు. కొత్తూరు, పరిసర ప్రాంత పంట పొలాల్లో రాత్రి, తెల్లవారుజామున మట్టి తవ్వకాలు సాగిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. పోలీసు సిబ్బంది సహకారంతో రెవెన్యూ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో నిఘా ఉంచామని, ఎక్కడైనా మట్టి తవ్వకాలు జరిపితే వెంటనే ఆ సమాచారాన్ని రెవెన్యూ, పోలీసు సిబ్బందికి తెలియజేయాలని తహసీల్దారు కోరారు.

వాహనాల తనిఖీ

ఏలూరు క్రైం, జూన్ 1 : ఎన్నికల కోడ్ ఈ నెల ఆరో తేదీ వరకు అమలులో ఉండడంతో ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులు రాత్రివేళ ముమ్మర గస్తీ నిర్వహిస్తున్నారు. మరోవైపు రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ, రాష్ట్ర రహదారిలో వెళ్లే వాహన డ్రైవర్లకు ఫేష్‌వాష్ నిర్వహిస్తున్నారు. ప్రధాన నగరాల్లో పోలీసు గస్తీ నిర్వహిస్తూ అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తున్నారు. లాడ్జీలను తనిఖీ చేస్తున్నారు.

చల్లగాలులతో ఊరట

పోలవరం, జూన్ 1 : వారం రోజులుగా మండే ఎండలు, వడగాల్పులు, విద్యుత్ కోతలతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజానీకానికి శనివారం కొంత ఊరట లభించింది. ఉదయం నుంచి కారుమబ్బులు కమ్మి చల్లని గాలులు వీచి వాతావరణం కొంతమేర చల్లబడడంతో మండలవాసులు ఊపిరి పీల్చుకున్నారు.



చాట్రాయిలో అభయాంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



మండవల్లి, ముదినేపల్లిలో వడమాలలతో అలంకారం.. సిల్క్‌నగర్‌లో స్వామి, నూజివీడు మండలంలో అడవి ఆంజనేయస్వామి



పెదలంకలో ఆంజనేయస్వామి భారీ విగ్రహానికి పూజలు

జై చిరంజీవా!

- ఘనంగా హనుమజ్జయంతి
- స్వామివారికి ప్రత్యేక పూజలు
- భక్తులతో పోటెత్తిన ఆలయాలు
- పలుచోట్ల అన్నసమారాధనలు

చాట్రాయి, జూన్ 1: మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుజ్జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చాట్రాయిలోని భారీ ఆంజనేయస్వామి దర్శనానికి వివిధ గ్రామాలు, మండలాల నుంచి భక్తులు పోటెత్తారు. ఆర్టీసీ బస్సులు, ఆటోలు ద్విచక్ర వాహనాల్లో కాలినడకన భక్తులు తరలివచ్చి స్వామి వారికి పూజలు చేశారు. భక్త బృందం హనుమాన్ చాలీసా పారాయణం చేసింది. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది. సుమారు 10 వేల మందికి అన్నసమారాధన జరిగింది.

ముసునూరు: ముసునూరు సిల్క్‌నగర్‌లోని భక్తాంజనేయస్వామికి 108 బిందెలతో జలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక అలంకరణ చేసి 1116 తమలపాకులతో పూజ నిర్వహించారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బోర్డుబల్ల వద్ద ఉన్న దాసాంజనేయస్వామి ఆలయం తదితర ఆలయాల్లో అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నసమారాధనలు జరపగా భక్తులు భారీగా హాజరయ్యారు.

నూజివీడు టౌన్: రామభక్త హనుమాన్ నినాదాలు, హనుమాన్ చాలీసా పారాయణతో నూజివీడు పట్టణ, మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలు మార్మోగాయి. హనుమజ్జయంతిని పురస్కరించుకుని నూజివీడు మండలం అడవి ఆంజనేయస్వామి, అన్నవరం ఆంజనేయస్వామి తదితర ఆలయాల్లో హనుమాన్ చాలీసా పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన జరిగింది.

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి రామకృష్ణ భజన మండలి మందిరంలో జరిగిన హనుమజ్జయంతి వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం జరిగిన అన్నసమారాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. వట్టిగుడిపాడు సెంటర్ రామాలయంలో పురాతన ఆంజనేయస్వామికి ఆవుపాలతో అభిషేకం, నూట ఒక్క కలశాలతో జలాభిషేకం నిర్వహించారు.

కైకలూరు నియోజకవర్గంలో...

కైకలూరు, జూన్ 1: హనుమజ్జయంతి సందర్భంగా శనివారం మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన అప్పాలను నైవేద్యంగా సమర్పించారు. కైకలూరు-కోరుకొల్లు రోడ్డులోని సువర్చలా సమేత దాసాంజనేయస్వామి ఆలయంలో, మెయిన్ రోడ్డు వీరాంజనేయస్వామి ఆలయం, కలిదిండి బస్టాండ్ సెంటర్, వీరబ్రహ్మంగారి ఆలయంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆటపాక శివారు నాగాపురంలో, వింజరం గ్రామాల్లోని స్వామి ఆలయాల్లో కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పూజలు చేశారు. పలు గ్రామాల్లో స్వామివారి ఊరేగింపు, అఖండ అన్నసమారాధనలు ఘనంగా నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చారు.

మండవల్లి: మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమజ్జయంతిని భక్తులు ఘనంగా జరిపారు. శనివారం ఉదయం నుంచి ఆలయాల్లో తమలపాకుల పూజలు, నిమ్మకాయలతో అర్చన నిర్వహించారు. మండవల్లి జడ్పీ హైస్కూల్ సమీపాన గల ఆంజనేయస్వామి ఆలయంలో జొన్నలగడ్డ నాగరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సాయంత్రం స్కూల్ ఆవరణలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. లింగాలలోని వీరాంజయనేయస్వామి ఆలయంలో 13వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు.

ముదినేపల్లి: ముదినేపల్లి మారుతీ నగర్‌లోని సువర్చలా సమేత భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హోమాలు, అభిషేకాలతోపాటు స్వామివారిని వడమాలతో అలంకరించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని అర్చకులు శ్రీనివాసుల ఫణికుమార్, బృందావనం చక్రపద్మ నరసింహం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కారుమూరి వెంకటేశ్వరరావు దంపతులు జరిపించారు. వందలాది మంది భక్తులు తిలకించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాడుగుల పూర్ణచంద్రరావు, వాసవీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి వత్తుమిల్లి ప్రసాద్, సంఘ ప్రముఖులు కొల్లిపర రఘురామన్, కొల్లిపర కృష్ణప్రసాద్, కురిచేటి తిరుమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐ వెంకట్ కుమార్ దంపతులు పూజలు జరిపారు. మాజీ మంత్రి, కైకలూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ మండలంలోని రాజానగరం, వడాలి గ్రామాల్లోని ఆంజనేయ ఆలయాల్లో పూజలు జరిపారు. ఈ సందర్భంగా కామినేనిని అర్చకులు సత్కరించి ఆశీర్వాదం అందజేశారు. ఉప్పరగూడెం ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ రెడ్డి నాగ రమేష్, రామాలయ కమిటీ చైర్మన్ బండారు పాండురంగారావు ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.

కలిదిండి: కలిదిండి అభయాంజనేయస్వామి ఆలయంలో కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ పూజలు చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ రమాదేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు. పోతుమర్రు, తాడినాడ, గుర్వాయి పాలెం, మూల్లంక, పెదలంక, కోరుకొల్లు ఆలయాల్లో ఆంజనేయస్వామికి విశేష పూజలు జరిగాయి. కలిదిండిలో పాతాళ భోగేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద ఏర్పాటైన భారీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద భక్తులకు అఖండ అన్నసమారాధన నిర్వహించారు. పెదలంకలోని భారీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



కలిదిండిలో కామినేని, కైకలూరులో దాసాంజనేయస్వామికి.. ఉప్పరగూడెంలో ఆంజనేయ స్వామికి భక్తుల పూజలు

ఎగ్జిట్ పోల్స్‌పై కూటమి శ్రేణుల హర్షం

కైకలూరు, జూన్ 1: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ దగ్గరపడుతున్న తరుణంలో శనివారం సాయంత్రం విడుదలైన ఎగ్జిట్‌పోల్స్ కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఎగ్జిట్‌పోల్స్ విడుదల చేసిన అనేక సంస్థల్లో అత్యధికంగా కూటమి గెలుపు వైపే చూపడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా శనివారం సాయంత్రం నుంచి ఎగ్జిట్‌పోల్స్‌పై చర్చ జరుగుతుంది. వీటితో పాటు ఆయా నియోజకవర్గాల్లోని కూటమి అభ్యర్థులు, వైసీపీ అభ్యర్థుల గెలుపోటములపై ఎగ్జిట్ పోల్స్‌ను పరిగణలోకి తీసుకుని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే వైసీపీ నేతలు మాత్రం వారికి మెజార్టీ చూపించిన సంస్థల పేర్లతో గెలుపు తమదేనంటూ సోషల్ మీడియాలో పోస్టులను పెడుతున్నారు. అదే స్థాయిలో కూటమి నాయకులు సైతం పోటాపోటీగా ఎగ్జిట్‌పోల్ సర్వేలను ప్రచార మాధ్యమాల్లో పెడుతున్నారు. అయితే అభ్యర్థుల భవిష్యత్‌ను తేల్చేందుకు మరో రెండు రోజులు మాత్రమే ఉండడంతో ఈ ఎగ్జిట్ పోల్స్ ఆయా పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎగ్జిట్‌పోల్స్ ఎట్లా ఉన్నా కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ గెలుపుపై ఒకటికి నాలుగు చొప్పున శనివారం రాత్రి పందేల జోరు సాగింది.



ముదినేపల్లిలో బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ, సిబ్బంది

ముదినేపల్లిలో పెట్రోలింగ్

ముదినేపల్లి, జూన్ 1 : సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి శనివారం సాయంత్రం వివిధ సంస్థల ఎగ్జిట్ పోల్స్ విడుదలైన నేపథ్యంలో ముదినేపల్లి మండలంలో పోలీసులకు పెట్రోలింగ్ నిర్వహించారు. ముదినేపల్లితో పాటు మండలంలోని అన్ని ప్రధాన కూడళ్లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎగ్జిట్‌పోల్స్ సందర్భంగా ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి సంబరాలు నిర్వహించే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలీసు యాక్టు 30 అమలులో ఉన్నందున 144 సెక్షన్ విధించటంతోపాటు ర్యాలీలు, సభలపై నిషేధం విధించినందున ఎస్ఐ వెంకట్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్ఐ తెలిపారు.

పశు వైద్యశాలకు నూతన భవనం నిర్మిస్తాం

కలిదిండి, జూన్ 1 : సానారుద్రవరంలో పశువైద్యశాల నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి జి.నెహ్రూబాబు తెలిపారు. ఆంధ్రజ్యోతిలో శనివారం "పెచ్చులూడిపడుతున్నా పట్టించుకోరేం..?" శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా నెహ్రూబాబు మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల భవనాన్ని తొలగించి నూతన భవనం నిర్మించాలని పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామన్నారు. రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల భవనాలున్న చోట దశలవారీగా నూతన భవనాలు మంజూరు చేస్తున్నామని ఉన్నతాధికారులు తెలియజేశారన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అయిన వెంటనే సానారుద్రవరం పశువైద్యశాలకు ప్రథమ ప్రాధాన్యమిచ్చి భవన నిర్మాణం చేపడతామన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

నూజివీడు టౌన్, జూన్ 1: రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నూజివీడు మండలం మీర్జాపురంలో చోటు చేసుకుంది. నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మేరుగు ప్రసాద్ (34) గొల్లపల్లి నుంచి హనుమాన్ జంక్షన్ వెళుతుండగా మీర్జాపురం బ్రహ్మంగారి గుడి ఎదురుగా లారీ ఢీ కొంది. తీవ్రగాయాలపాలైన ప్రసాద్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. నూజివీడు రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం పట్టివేత

చాట్రాయి, జూన్ 1: మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన మహిళ వద్ద 48 అక్రమ మద్యం సీసాలను కనుగొన్నట్టు సెబ్ సిఐ వెంకట రమణ తెలిపారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని నిందితురాలిని అరెస్ట్ చేసినట్లు సీఐ చెప్పారు. సారా తయారీ, అమ్మకాలు, మద్యం అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

గాంధీ పార్క్‌కు ఆక్రమణల చెర?



ఆక్రమణకు గురవుతున్న మున్సిపల్ పార్క్ స్థలం

నూజివీడు, జూన్ 1: అత్యంత విలువైన మున్సిపల్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా గాంధీపార్క్‌లో అంతర్భాగంగా ఉన్న ప్రదేశాన్ని కొందరు ఆక్రమించేందుకు యత్నిస్తున్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. నూజివీడు ప్రధాన కూడలిలో ఉన్న గాంధీపార్క్ పేరుకే పార్క్‌గా ఉన్నా దానిని మున్సిపల్ పారిశుధ్య విభాగం వినియోగించుకుంటోంది. సుదీర్ఘ కాలంగా ఈ పార్క్‌లోనే ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకు ద్వారా ప్రజలకు తాగునీటి సరఫరా నిర్వహిస్తారు. ఇక్కడి నుంచే ట్యాంకర్ల ద్వారా పట్టణంలోని వివిధ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతోంది. ఈ ప్రదేశం అధికారుల నిరంతర పర్యవేక్షణలో ఉంటుంది. అయినా ఈ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమిస్తుతన్నారంటే దాని వెనుక అనేక రాజకీయ కోణాలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పార్క్‌చుట్టూ ప్రహరీ గోడ ఉండగా, ఓ వైపు నుంచి భూమిని ఆక్రమిస్తుండడం, ఆ ప్రదేశంలో బాదులు వేసి క్రమేణా అధీనంలోకి తీసుకోవడం, మరోవైపు పక్కాగా ఆక్రమణను అధికారికం చేసుకునేందుకు పిల్లర్లు వేసేందుకు సైతం ఆక్రమణదారులు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మునిసిపల్ కమిషనర్ ఏమన్నారు..?

దీనిపై నూజివీడు మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డిని వివరణ కోరేందుకు యత్నించగా సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆక్రమణదారుడికి ఏమైనా ఆధారాలు ఉన్నాయా? లేక అది మున్సిపల్ స్థలమేనా అన్నది పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.



కైకలూరులో హనుమాన్ శోభా పాదయాత్రలో పాల్గొన్న కామినేని



నూజివీడులో శోభాయాత్రను ప్రారంభిస్తున్న దృశ్యం

ఘనంగా శోభాయాత్రలు

కైకలూరు, జూన్ 1: నేటి సమాజంలో ఆధ్యాత్మిక భావాలను ప్రతి ఒక్కరూ అలవరచుకొని భావితరాలకు వాటి విలువ తెలియజెప్పాలని కైకలూరు కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం విశ్వహిందూ పరిషత్, జై హనుమాన్ ధర్మరక్షణ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ శోభా పాదయాత్రను కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. భక్తులు భారీగా ఈ పాదయాత్రలో పాల్గొనడంతో కైకలూరు జాతీయ రహదారి కిక్కిరిసిపోయింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామివారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. కైకలూరు వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శ్రీమన్నారాయణ గోష్ఠి మహిళలు పెద్దఎత్తున పాదయాత్రకు స్వాగతం పలికి కోలాట ప్రదర్శనను నిర్వహించారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, హిందూ ధర్మపరిషత్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు బూరగడ్డ శ్రీనాథ్, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు సుబ్బరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వర్రే రాజశేఖర్, కూటమి నాయకులు వీజేఎస్ మాల్యాద్రి, పూల రామచంద్రరావు, బూరుబోయిన శ్రీనివాసరావు, కేవీఎన్ఎం నాయుడు, కాట్రగడ్డ నాని, ఏఈ శ్రీనివాస్, కొల్లి వరప్రసాద్, తోట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కలిదిండి: హనుమజ్జయంతి సందర్భంగా కోరుకొల్లు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆధ్యాత్మిక మండలి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర భక్తిపూర్వక బైక్ ర్యాలీని మాజీ మంత్రి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. సానారుద్రవరం, ఎస్.ఆర్పీ ఆగ్రహారం, పడమటిపాలెం, కలిదిండి మార్కెట్ యార్డు వరకు శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు నంబూరి బాండు రాజు, మాజీ ఎంపీపీలు చెన్నంశెట్టి మురళీకృష్ణ, వలవల రామారావు, కూటమి నాయకులు కేశిరెడ్డి బలరామ్, వలవల రమేష్, కోరుకొల్లు సర్పంచ్ కనకదుర్గ, ఆర్ఎస్ఎస్ నాయకులు పెరుమాళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కలిదిండిలో భక్తిపూర్వక బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హైందవ సంప్రదాయాన్ని భావితరాలకు అందించాలి

నూజివీడు: హైందవ సంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, శివశక్తి హిందూ ధార్మిక సంస్థ వ్యవస్థాపకులు కరుణాకర సుగుణ అన్నారు. హనుమజ్జయంతిని పురస్కరించుకుని హనుమాన్ సేన ఆధ్వర్యంలో శనివారం నూజివీడులో శోభాయాత్ర కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆశ్రమ పీఠాధిపతి ప్రణవానంద భారతిస్వామి, శివశక్తి హిందూ ధార్మిక సంస్థ వ్యవస్థాపకులు కరుణాకర సుగుణ ముఖ్య అతిథులుగా హాజరై శోభాయాత్రను ప్రారంభించి మాట్లాడుతూ హైందవ ధర్మం సజీవంగా ఉంటేనే భారతదేశం ఐక్యంగా ఉంటుందన్నారు. అనంతరం పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు.

విద్యార్థులు ధ్యానం చేయాలి



కలిదిండి, జూన్ 1: విద్యార్థులు చదువుతోపాటు ధ్యానం, ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని గ్రంథాలయాధికారి రాఘవులు అన్నారు. శనివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా కోరుకొల్లు గ్రంథాలయంలో విద్యార్థులతో ధ్యానం చేయించారు. అనంతరం నీతి కథలు బోధించారు. అలాగే కలిదిండి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో నీతి కథలు చదివించారు. విజేతలకు గ్రంథాలయాధికారి జె.రమేష్ బాబు బహుమతులు అందజేశారు.

7న పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ఏలూరు రూరల్, జూన్ 1: పీఆర్‌టీయూ రాష్ట్రకార్యవర్గ సమావేశం ఈ నెల 7వ తేదీన విజయవాడలోని హోటల్ ఐలాపురం స్మార్ట్‌రోడ్డులోని ఆశిష్ ఈవెంట్స్‌లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు పువ్వల ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రాష్ట్రకార్యవర్గ సభ్యులు హాజరుకావాలని కోరారు. విద్యారంగ సమస్యలపై సమావేశంలో చర్చ జరుగుతుందన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి లక్ష మల్లెల పూజ

ముదినేపల్లి రూరల్, జూన్ 1: ముదినేపల్లి మండలం సింగరాయపాలెం, చేవూరిపాలెం సెంటర్లోని శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానంలో శనివారం స్వామి వారికి లక్ష మల్లెల పూజ వైభవంగా జరిగింది. ఈ మేరకు ఆలయం సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు.



కూలీల సమస్యలు తెలుసుకుంటున్న మహంకాళిరావు

ఉపాధి పథకానికి నిధులు పెంచాలి

కలిదిండి, జూన్ 1 : ఉపాధి పథకానికి నిధులు పెంచాలని, 200 రోజుల పనిదినాలు కల్పించి రూ. 600 వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శేషపు మహంకాళిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మూల్లంకలో ఉపాధి పని ప్రదేశాల్లో పర్యటించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడా పెట్టుబడిదారులకు పన్ను రాయితీ కల్పిస్తున్న ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించి పేదలు పొట్టగొడుగుతున్నాయన్నారు. వ్యవసాయ కార్మికులందరూ ఉపాధి పథకాన్ని కాపాడుకోవటానికి ఐక్యంగా పోరాడాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.నాగేశ్వరరావు, కె.విజయ, పి.లక్ష్మీ, ఎస్.మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయం కోసం పూజలు



నూజివీడు, జూన్ 1: తెలుగు దేశం పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ నూజివీడు వెలమపేట ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి సీఎంగా చంద్రబాబునాయుడు తిరిగి బాధ్యతలు స్వీకరించడంతో పాటు ఏలూరు ఎంపీగా పుట్టా మహేష్ యాదవ్, నూజివీడు ఎమ్మెల్యేగా కొలుసు పార్థసారథి ఎన్నిక కావాలని టీడీపీ మాజీ కౌన్సిలర్ కందిపల్లి చెన్నారావు, పార్టీ నూజివీడు పట్టణ కార్యదర్శి పల్లి నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూత్ ఏజెంట్ కందిపల్లి రాజేష్, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి సత్యనారాయణ, జామి రవికిరణ్, పల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ అమలు చేయాలి



మెనూ వివరిస్తున్న ఎంఈవో నరేష్

ముదినేపల్లి, జూన్ 1 : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మెనూ అమలుపై రెండు రోజులుగా ముదినేపల్లి ఎంఆర్‌సి సెంటర్‌లో విద్యాశాఖ నిర్వహిస్తున్న డెమో కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా మండలంలోని వంట ఏజెన్సీలకు విద్యార్థులకు అందించాల్సిన భోజన మెనూను వివరించి అక్కడే వంటలు వండించారు. వండిన పదార్థాలను రుచి చూసిన అనంతరం ఉత్తమ ఏజెన్సీలుగా ఎంపికైన సింగరాయపాలెం యూపీ స్కూల్ ఏజెన్సీకి ప్రథమ, గురజ హైస్కూలు ఏజెన్సీకి ద్వితీయ, రాజానగరం ప్రాథమిక పాఠశాల ఏజెన్సీకి తృతీయ బహుమతులు ఎంఈఓ నరేష్ కుమార్ అందజేశారు. మెనూను తప్పకుండా పాటించాలని సూచిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు.

పచ్చిరొట్ట సాగుతో భూములు సారవంతం



పచ్చిరొట్ట సాగు భూమి పరిశీలిస్తున్న ఏవో

చాట్రాయి, జూన్ 1: రైతులు పచ్చిరొట్ట సాగు ద్వారా భూములు సారవంతం చేసుకోవాలని వ్యవసాయాధికారి శివశంకర్ కోరారు. చాట్రాయిలో పచ్చిరొట్ట సాగుచేసిన భూములను శనివారం రైతులతో కలసి ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులు భూములకు సేంద్రియ ఎరువులు సరిగా వాడకపోవటం వల్ల నేలలో సేంద్రియ కర్బనం బాగా తగ్గిపోవటమే కాక, పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు అతి తక్కువ స్థాయికి పడిపోతున్నాయన్నారు. జనుము, జీలుగ, పిల్లిపెసర పైర్లు సాగుచేసి భూమిలో కలియదున్నటం వల్ల నేల ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. పచ్చిరొట్ట కుళ్ళటం వల్ల వచ్చే సేంద్రియ ఆమ్లాలు వల్ల భాస్వరం, పొటాష్ మొక్కలకు అందుతుందని, భూమికి నీరు, పోషక పదార్థాలను నిల్వ చేసుకొనే శక్తి పెరుగుతుందన్నారు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా కంచర్ల

ముసునూరు, జూన్ 1: ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన కంచర్ల రాంబాబు అఖిల భారత యాదవ మహాసభ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. శనివారం జిల్లా అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాసరావు నుంచి నియామకపత్రాన్ని అందుకున్నారు. యాదవుల అభివృద్ధికి కృషిచేస్తానని రాంబాబు తెలిపారు. రాంబాబుకు పలువురు యాదవ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు.



విద్యార్థులకు నీతి కథలు బోధిస్తున్న రిటైర్డ్ టీచర్ బాల సుందరం

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

ముదినేపల్లి, జూన్ 1 : విద్యార్థి దశ నుంచే పిల్లలు క్రమశిక్షణ, సత్ప్రవర్తనను అలవర్చుకోవాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు జె.బాలసుందరం అన్నారు. ముదినేపల్లి శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న ఆయన విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.